Cell: 93953 85229
86887 83383
Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
hmda GHMC RERA
TC
GSTIN : 36AALCT0108J1ZD
CIN :U68200TS2024PTC185715
TAGARAM
CONSTRUCTIONS PRIVATE LIMITED

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 154 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | శనివారం 09 నవంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

# దళిత ఎమ్మెల్యేలతో
## సీఎం చంద్రబాబు సమావేశం.. కీలక ప్రకటన



- ఎస్సీ వర్గీకరణ అమలుపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం
- అధ్యయనానికి త్వరలో కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడి
- జిల్లా యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పిన సీఎం

అమరావతి / శాసనసభ : కూటమి పార్టీ దళిత ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం సచివాలయంలో సమావేశమయ్యారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్యేలతో చంద్రబాబు చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ అమలుపై కీలక నిర్ణయాన్ని తెలియజేశారు. ఎస్సీ జనాభా దామాషా ప్రకారం జిల్లా యూనిట్ గా వర్గీకరణ అమలు చేయనున్నట్లు ప్రకటించారు.

# కాంగ్రెస్ నేతలు షో కోసమే
## అలా చేస్తుంటారు: మోదీ విమర్శలు



ఢిల్లీ / శాసనసభ : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు.కాంగ్రెస్ పార్టీని యావత్ దేశం పూర్తిగా తిరస్కరించిందని.. అందుకు ఆ పార్టీ చర్యలే కారణమన్నారు. ఆ పార్టీ ఇప్పుడు ఆల్ ఇండియా కాంగ్రెస్ కాదన్న మోదీ..పరాన్నజీవి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. ఊత కర్రల సాయంతోనే మనుగడ సాగిస్తోందని విమర్శించారు. శుక్రవారం నాసిక్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగించారు.మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్..

మిగతా »»2లో

# కార్ల రేసింగ్‌తో తెలంగాణకు వచ్చిన ప్రయోజనం ఏంటి?..
## కేటీఆర్ పై పొంగులేటి ఫైర్..



శాసనసభ / హైదరాబాద్ : కార్ల రేసింగ్‌తో తెలంగాణకు వచ్చిన ప్రయోజనం ఏంటి..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై రెవెన్యూ, ఐ అండ్ పీఆర్, గృహ నిర్మాణాల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఫైర్ అయ్యారు.గత ప్రభుత్వంలో తప్పు చేసిన ఏ నాయకుడైనా శిక్ష అనుభవించక తప్పదని కీలక వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసినవారిపై చట్ట ప్రకారం చర్యలుంటాయని హెచ్చరించారు. కేసీఆర్, కేటీఆర్,

హరీష్, కవిత ఎవరైనా సరే తప్పు చేసినట్టు తేలితే శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు.

మిగతా »»2లో

# సెలవు తీసుకుని అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహాలు ప్రారంభించమంటున్న
## మాజీ సీఎం



ఢిల్లీ / శాసనసభ : ఫిబ్రవరి 2025లో ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారం వీడియో సందేశం ద్వారా కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.



- ప్రజలు గెలిపించారు.. వారికి మంచి చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్న సీఎం
- ఎవరో గెలిపిస్తే కుర్చీలో కూర్చోలేదు...ప్రజలు గెలిపిస్తే అధికారంలోకి వచ్చామని వ్యాఖ్య
- బిడ్డ జైలుకు వెళితే కేసీఆర్‌కు దుఃఖం వచ్చిందని వ్యాఖ్య
- మూసీ ప్రజల ఇబ్బందులు పట్టవా? అని నిలదీత

# బుల్డోజర్‌కు అడ్డొస్తామంటే తొక్కిస్తాం... ఎవరు అడ్డొస్తారో రండి:
## రేవంత్ రెడ్డి సవాల్

శాసనసభ / హైదరాబాద్ : మూసీ పునరుజ్జీవం చేస్తుంటే బుల్డోజర్‌కు అడ్డొస్తామంటే తొక్కిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవ యాత్ర అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... బుల్డోజర్‌కు అడ్డుపడతామని కొంతమంది చెబుతున్నారని... అలా వచ్చేవారు ఎవరో ముందుకు రావాలన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని బుల్డోజర్ ఎక్కిస్తామని.. ఆయనతోనే తొక్కిస్తామని... ఎవరు వస్తారో రావాలన్నారు. ఎవరు అడ్డువచ్చినా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామన్నారు. తమను ప్రజలే గెలిపించారని... కాబట్టి ఈ ప్రజల కోసం చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఎవరో ఇస్తే మేం కుర్చీలో కూర్చోలేదు... ప్రజలు గెలిపిస్తే ఈ పదవిలోకి వచ్చామన్నారు.

బిడ్డ మూడు నెలలు జైల్లో ఉంటే కేసీఆర్‌కు దుఃఖం వచ్చింది

# హైడ్రా తాజా నోటీసులు
## ఈ సారి టార్గెట్ వారే..!!




శాసనసభ / హైదరాబాద్ : హైడ్రా మళ్లీ పని ప్రారంభించింది. గ్రేటర్ పరిధిలో వరుస కూల్చివేతలతో కలకలం రేపిన హైడ్రా కొద్ది రోజులుగా శాంతించింది. ఇప్పుడు తిరిగి 50 మందికి తాజాగా ఆక్రమణల పైన నోటీసులు జారీ చేసింది.జీహెచ్ఎంసీ పరిధిలోని పార్కులతో పాటుగా ప్రభుత్వ వినియోగ స్థలాల్లో ఆక్రమణలకు కారకులైన వారి పైన ఈ సారి హైడ్రా గురి పెట్టింది. 15 రోజులుగా ఆక్రమణలను తెలిగించక పోతే చర్యలు తప్పవని హైడ్రా నోటీసుల్లో స్పష్టం చేసింది.హైడ్రా తాజాగా నోటీసులు జారీ చేయటంతో మరో సారి చర్చ మొదలైంది.

### మహిళల కొలతలు
# మగవారు తీసుకోవద్దు..
## మహిళా కమిషన్ ప్రతిపాదన!



# తప్పు చేస్తే పెద్ద పెద్ద వాళ్లే
## జైలుకు వెళ్లారు...కేటీఆర్ ఎంత?:

- అమెరికాలో చదువుకున్న కేటీఆర్‌కు కనీసం బుద్ధి లేదన్న మంత్రి
- కవితకు బెయిల్ వస్తుందని తెలిసి రెండ్రోజులు ముందే ఢిల్లీకి వెళ్లారని వ్యాఖ్య
- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని విమర్శ



మిగతా »»2లో

# సీఎం సమోసా మిస్సింగ్
## సీఎం కోసం తెప్పించిన సమోసాలు
# ఎవరు తిన్నారు?...
## డీఎస్పీతో విచారణ

మిగతా »»2లో



శాసనసభ
శనివారం 09 నవంబర్ - 2024

# కేంద్ర ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలి




**శాసనసభ / హైదరాబాద్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం అధికారులు కృషి చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. దిశా కమిటీ సమావేశం అనంతరం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. మైనారిటీలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టళ్లు మంజూరు చేస్తే అనేక రాష్ట్రాల్లో సరైన రీతిలో అమలు కావడం లేదని, అంగన్ వాడీ స్కూళ్లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల నిర్మాణానికి భూమి కొరత నెలకొందన్నారు కిషన్ రెడ్డి. నగరంలో మురికివాడలు పెరిగిపోతున్నాయని, కేంద్ర ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని ఆయన వ్యాఖ్యానించారు. దిశా కమిటీ మీటింగులో అనేక విషయాలపై చర్చించడం జరిగిందని ఆయన తెలిపారు.ప్రతి మూడు నెలలకోసారి పథకాల అమలు, కార్యక్రమాలపై అధికారులంతా రివ్యూ చేసుకోవాలని ఆయన అన్నారు. తెలంగాణలో 70-80 శాతం రెవెన్యూ హైదరాబాద్ నుంచే వస్తున్నదని, అయినా, జీహెచ్ఎంసీ, మెట్రో వాటర్ వర్క్స్ డిపార్ట్ మెంట్లకు నిధుల కొరత వేధిస్తోందన్నారు కిషన్ రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ తో పాటు నగర పరిసర ప్రాంతాల ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత తీసుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ డిపార్ట్ మెంట్ మూతబడే పరిస్థితి ఎదురైందని, ప్రభుత్వ అధికారులంతా ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలన్నారు కిషన్ రెడ్డి.

# బీసీ గురుకులంలో విద్యార్థులకు అస్వస్థత 12 మందికి వాంతులు, విరేచనాలు



**నారాయణఖేడ్, నవంబరు 8 ( శాసనసభ):** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకులానికి చెందిన 12 మంది విద్యార్థులు శుక్రవారం అస్వస్థతకు గురయ్యారు.జ్వరం, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలతో ఇబ్బంది పడ్డారు. దీంతో విద్యార్థులను తల్లిదండ్రులు ఇంటికి తీసుకెళ్లారు. స్వల్పంగా అస్వస్థతకు గురైన వారికి సిబ్బంది మందులను అందజేశారు.గురుకులంలో ఉన్న నీటిశుద్ధి ప్లాంటు పాడైపోవడంతో కొన్ని నెలలుగా మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తున్నారు. పైప్‌లైన్ లీకేజీతో నీరు కలుషితమౌతోందని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు వాపోతున్నారు. రెండు నెలల క్రితం గురుకులాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్లాంట్‌కు మరమ్మతులు చేయించాలని సిబ్బందిని ఆదేశించానా ఆ దిశగా చర్యలు కరువయ్యాయని స్థానికులు ఆరోపించారు.

# మహిళల కొలతలు మగవారు తీసుకోవద్దు.. మహిళా కమిషన్ ప్రతిపాదన!

దేశంలో రోజురోజుకు మహిళలపై అకృత్యాలు పెరిగిపోతున్నాయి. నమ్మినవారే నట్టేట ముంచేస్తున్నారు. అన్ని చోట్ల మహిళలకు భద్రత లేకుండా పోతుంది. ఈ నేపథ్యంలో మహిళల సేఫ్టీ కోసం ఉత్తరప్రదేశ్ మహిళా కమిషన్ కీలక ప్రతిపాదనలు చేసింది.పురుషుల 'బ్యాడ్ టచ్' నుంచి మహిళలను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మహిళా కమిషన్ కీలక ప్రతిపాదనలు చేసింది. మహిళల దుస్తుల కొలతలను పురుష దర్జీలు తీసుకోకూడదని పేర్కొంది. అలాగే అమ్మాయిల శిరోజాలను కత్తిరించే పనులు కూడా చేయకూడదని ప్రతిపాదించింది. ఈ మేరకు మహిళా కమిషన్ సభ్యురాలు హిమానీ అగర్వాల్ వెల్లడించారు. ప్రస్తుతం తాము ప్రతిపాదనలు మాత్రమే చేశామని, త్వరలోనే వీటిని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించనున్నట్లు తెలిపారు. ఈ నిబంధనలను కఠినంగా అమలు చేసేందుకు చట్టం తీసుకొచ్చేలా యూపీ ప్రభుత్వాన్ని కోరనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబరు 28న జరిగిన మహిళా కమిషన్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని శుక్రవారం హిమానీ అగర్వాల్ స్పష్టం చేశారు.ప్రతిపాదనలు ఇవే..అమ్మాయిల దుస్తుల కొలతలు మహిళలు మాత్రమే తీసుకోవాలని సూచించింది. ఆ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపింది. సెలూన్‌లలో మహిళా కస్టమర్లకు అమ్మాయిలే సేవలందించాలని పేర్కొంది. జిమ్, యోగా సెంటర్లలో అమ్మాయిలకు మహిళా ట్రైనర్లే ఉండాలని%౦% అలాంటి జిమ్‌లను తప్పనిసరిగా వెరిఫికేషన్ చేయాలని స్పష్టం చేసింది. స్కూల్ బస్సుల్లో తప్పనిసరిగా మహిళా ఆయా లేదా ఉపాధ్యాయిని ఉండాలని చెప్పింది. డ్రామా ఆర్ట్ సెంటర్లలో అమ్మాయిలకు మహిళా డ్యాన్స్ టీచర్లను ఏర్పాటు చేయాలని పేర్కొంది. మహిళల వస్తువులను విక్రయించే దుకాణాల్లో కూడా తప్పనిసరిగా మహిళా సిబ్బందే ఉండాలని.. కోచింగ్ సెంటర్లలో వాష్‌రూమ్‌లు, సీసీటీవీలను ఏర్పాటు చేయాలని మహిళా కమిషన్ స్పష్టం చేసింది. ఈ ప్రతిపాదనలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# బుల్డోజర్‌కు అడ్డొస్తామంటే తొక్కిస్తాం... ఎవరు అడ్డొస్తారో రండి: రేవంత్ రెడ్డి సవాల్

బిడ్డ మూడు నెలలు జైల్లో ఉంటే కేసీఆర్‌కు దుఃఖం వచ్చింది నీ బిడ్డ మూడు నెలలు జైలుకు పోతేనే కేసీఆర్‌కు దుఃఖం వచ్చిందని... మరి నల్గొండలో ఏళ్ళుగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎంత దుఃఖం రావాలన్నారు. నల్గొండ జిల్లా ప్రజలు బిల్లా-రంగాల వైపు ఉంటారా? ప్రజల కోసం పని చేస్తున్న తమవైపు ఉంటారా? చర్చ చేయాలన్నారు. బీఆర్ఎస్‌కు ప్రజలను దోచుకోవడమే తెలుసునని ఆరోపించారు.వాడపల్లి నుంచి పాదయాత్రకు సిద్ధంగా ఉండండి2025 జనవరి మొదటి వారంలో వాడపల్లి నుంచి హైదరాబాద్ వరకు లక్షలాదిమందితో పాదయాత్ర చేస్తానని ప్రతిపక్షాలు కలిసి రావాలని సవాల్ చేశారు. వాడపల్లి నుంచి పాదయాత్ర చేయాలన్న హరీశ్ రావు సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని సీఎం అన్నారు. అందుకే జనవరి మొదటివారంలో తాను చేసే యాత్రకు బిల్లా, రంగాలు రావాలన్నారు.మూసీ ప్రక్షాళన వద్దంటే ప్రజలు వారి నడుంకు రాయి కట్టి నీటిలో ముంచుతారని మండిపడ్డారు. జనవరి మొదటి వారంలో యాత్రకు సిద్ధంగా ఉండాలని హరీశ్ రావు సహా విపక్షాలకు సూచించారు. నేటి యాత్ర ట్రైలర్ మాత్రమేనని... అసలు సినిమా జనవరిలో ఉందన్నారు. నదులను అనుసంధానం చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

# కుల గణన సర్వే కు మేం వ్యతిరేకం కాదు...

## పార్లమెంట్,అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు..

### రాష్ట్ర ప్రజలకు ఏమి మేలు చేస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలి

**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన కుటుంబ సర్వే పేరిట రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురి చేయడమే కాకుండా, వారు ఈ ప్రక్రియ ఎందుకు చేస్తున్నారో అర్థం లేదు. ప్రభుత్వం మాత్రం అవగాహనతో జవాబు చెప్పడం లేదు కులగణనునకు కుటుంబ సర్వేకు వ్యతిరేకం కాదు,కానీ మీరు కుటుంబ సర్వే పేరిట సేకరిస్తున్న వివరాలపైనే మాకు అనుమానాలు ఉన్నాయి అనే స్థానిక నాయకులు ప్రజలు అంటున్నారు.మీరు రాష్ట్రంలో కులగణనని చేసి దేశానికి రోల్ మాడరుగా నిలుస్తామని మీ పార్టీ పార్లమెంటు నాయకుడు రాహుల్ గాంధీ గారితో చెప్పించారు. కానీ మీరు ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కామారెడ్డి బిసి డిక్లరేషన్ పేరిట బీసీలకు ప్రకటించిన పథకాలు ఏవైనా అమలుకు ప్రయత్నం చేశారా లేదు కానీ ఈరోజు మీరు కుల గణన పేరిట రాష్ట్రంలో అవసరం లేని అనేక ప్రశ్నల రూపంలో కుటుంబంలో అవసరముంటే తప్పఎవరికి తెలియపరచని అనేక రహస్య విషయాలను కూడా మీరు తెలుసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. అలాగే బ్యాంకు వివరాలు, రాజకీయ వివరాలు, ఆర్థిక వివరాలు మీ మీ కుల గణనకు సంబంధం లేని అనేక వివరాలు సేకరిస్తున్నారు. ఎప్పుడైనా ప్రభుత్వం ప్రజలకు ఏదైనా పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలంటే ప్రజలు పెట్టుకున్న దరఖాస్తును అధికారుల ద్వారా సేకరించి ఆ పథకానికి అప్పటి ప్రభుత్వం ఇస్తున్న పథకం ఆ కుటుంబం అర్హుల కాదా తెలుసుకొని విచారణ జరిపి ఆ పథకాలు వారికి ఇచ్చే విధంగా చేస్తారు. కానీ మీరు ఈ వివరాలన్నీ సేకరిస్తున్నప్పుడు అర్హులైన వారందరికీ ఆర్థికంగా ఎంతో మందికి ఈ సర్వే ద్వారా మీరు పథకాలు అమలు చేస్తారో చెప్పాలి, అనేక పథకాలకు పేద ప్రజలు అర్హులుగా తేలుతారు. తేలితే వాళ్లందరికీ ఇస్తారా, పిల్లల పాఠశాలలతో సహా ఉద్యోగాలు, భూములు డబుల్ బెడ్రూం,అనేక చేతివృత్తుల వాళ్లకు,కూడా ఇంకా అనేక విషయాలు తెలుసుకుంటున్న ప్రభుత్వం దానివల్ల వారికి ఏమి లాభం జరుగుతుందో తెలియజేయాలి. ఇవి ఏమీ లేకుండా ఇంకా అనేక రకాల ప్రభుత్వానికి అవసరం లేని అనేక విషయాలు తెలుసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఇంతకుముందు ఉన్న కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇలాగే గొర్రెలు, బర్రెలు, కోళ్లు ఇతర వివరాలు సర్వం తెలుసుకొని దానిని ఇప్పటివరకు కూడా ఆ వివరాలు బయటకు పెట్టకుండా వ్యక్తిగతంగా ఎవరికి ఎంత భూమి ఉంది, ఎవరికి ఎన్ని ఆస్తులు ఉన్నాయి. రాజకీయంగా దాన్ని ఉపయోగించుకోవడానికి ప్రయత్నం చేశారని అనుకుంటున్నారు. మీరు కూడా రాజకీయ పదవులు కూడా మీరు అడుగుతున్నారంటే దీని వెనుక ఏదో కుట్ర దాగుందని అనిపిస్తుంది. నిజంగా కుల గణన పేరిట మీరు బీసీలకు గాని ఎస్సీల గాని ఎస్టీలకు గాని ఏమైనా మేలు చేయాలనుకుంటే వారి కులం,వాళ్లు ఇప్పటికీ వరకు తెల్ల కార్డు ద్వారా ఏదైనా పథకంలో ఉన్నారా. మీకు రేషన్ కార్డు ఉందా, మీకు గ్యాస్ కనెక్షన్ ఉందా, మీకు సొంతం ఇల్లు ఉందా, మీరు కులవృత్తుల వారు అయితే ఇప్పటివరకు మీకు ప్రభుత్వం ద్వారా ఏమన్నా సాయం పొందారా, ఏమన్నా లాభాలు (ప్రభుత్వ పథకాల ద్వారా



)పొందుతున్నారా సొంతం ఇల్లు ఉందా లేదా ప్రభుత్వ ఉద్యోగం ఉందా ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారా లేక వ్యాపారమా అని అడిగితే తప్పులేదు,కానీ మీరు పూర్తిస్థాయిలో ఒక నేరస్తుని వివరాలు తెలుసుకునే విధంగా కోర్టులో సాక్షాధారాలు నిరూపించడానికి తీసుకునే విధంగా అనేక అవసరం లేని విషయాలు కూడా తెలుసుకోవడంలో మర్మమేమిటి...?అతని ఇంటి ప్రతి విషయం తెలుసుకోవాలని ప్రయత్నం చేయడం దేని గురించి వివరాలు తెలియజేయాలి.పేరు కుల గణన కుటుంబ సర్వే కానీ మీరు అడిగే ప్రశ్నలు వ్యక్తిగత వివరాలు రాజకీయ పదవులు కూడా మీరు అడుగుతున్నారంటే వ్యక్తిగత కక్షలు బెదిరించి పార్టీలోకి పిలవడానికి ఆర్థికంగా అతని వివరాలు తెలుసుకొని అతని బెదిరించడానికి ఇవన్నీ కులగణలకు సంబంధం లేని విషయాలు రేపు ప్రభుత్వ పథకాలు ప్రజలకు లబ్ధిదానికి చేరాలంటే ఈ కులగనని మీరు బేస్ గా తీసుకొని ప్రజలకు ఏమి మేలు చేస్తారో చెప్పాలి,కుల విషయాలు తప్ప వేరే విషయాలు చాలా తెలుసుకుంటున్న ప్రభుత్వం ఏ విధంగా వారికి లాభం చేయాలనుకుంటున్నారో వివరంగా తెలియచేయాలి అని స్థానికులు కోరుకుంటున్నారు.కామారెడ్డి లో బీసీలకు ప్రకటించిన పథకాలను అమలు చేయలేక, 42% స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ ఇవ్వకుండా,ఈ కుల గణన కుటుంబ సర్వే పేరిట ప్రజల్ని తికమక పెట్టి ఎగవేయడానికి తప్ప మీకు చిత్తశుద్ధి ఉంటే మీరు కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలు చేసుకుంటూ ప్రభుత్వం ఈ వివరాలన్నీ సేకరించి, ప్రజలకు మీరు సేకరించిన వివరాల ద్వారా తిరిగి ప్రజలకు ఎలాంటి లబ్ధి చేకూరుస్తారో వివరించవలసిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రజలు కూడా ఈ వివరాలు ప్రభుత్వానికి ఎందుకు చెప్పాలి. దీని వలన ఏమిటి ప్రయోజనం అనేది కూడా చాలామంది ప్రజలు అనుమానం పడుతూ తెలుసు కోవాలనుకుంటున్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రజలతో ఇలా మేలు చేస్తాం,రిజర్వేషన్లు పెంచుతాం, లబ్ధిదారులను చేస్తామని, ప్రజలని మోసం చేసి మళ్లీ కోర్టుల అడ్డుపడ్డాయనో లేక సమయాన్ని ఇలా సర్వేల పేరిట వృధా చేసి టిఆర్ఎస్ ప్రభుత్వం లాగానే మీరు కూడా రాష్ట్ర ప్రజలని వంచించడానికి చేస్తున్న నాటకం,కులగణన చేసుకుంటూనే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు..కుల గణన సర్వేపై ప్రజలకు ఉన్న సందేశాలు, అడుగు తుంటే ఎంపీలులు, ఎమ్మెల్యేలు ఏమి చెప్పలేని పరిస్థితిలో ఉన్నారన్నారు.

# సెలవు తీసుకుని అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహాలు ప్రారంభించమంటున్న మాజీ సీఎం

ఫిబ్రవరి 2025లో ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారం వీడియో సందేశం ద్వారా కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.రానున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు కార్యకర్తలు హృదయపూర్వకంగా సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం కావడానికి కొన్ని నెలల పాటు సెలవులు తీసుకోవాలని అరవింద్ కేజ్రీవాల్ పార్టీ కార్యకర్తలను కోరారు. బయటి నుంచి వచ్చిన కార్యకర్తలు ఢిల్లీలోని తమ పరిచయస్తులు, బంధువుల స్థలాల్లో మకాం వేసి పార్టీ కోసం పబ్లిసిటీ వర్క్ చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వేరే పార్టీలను గెలవనివ్వకూడదని అరవింద్ కేజ్రీవాల్ అన్నారు.ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులతో చాలా కాలంగా మాట్లాడాలని అనుకుంటున్నానని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. జైలు నుంచి విడుదలయ్యాక మీతో మాట్లాడాలని చాలాసార్లు అనుకున్నాను. కొందరిని కలవలేకపోయినందుకు చింతిస్తున్నట్లు తెలిపారు. గత 2 సంవత్సరాలుగా అత్యంత క్లిష్టమైన దశను దాటారు. దేవుడు తన ప్రియమైన శిష్యులను పరీక్షిస్తాడు. భవిష్యత్తు సవాళ్ల కోసం మనల్ని బలపరచడానికి దేవుడు కష్టాలను పంపుతాడని, దేవుడు గొప్ప కష్టాలను పంపినప్పుడు, దేవుడు మిమ్మల్ని భవిష్యత్తులో గొప్ప పని చేయబోతున్నాడనే సంకేతం అని అన్నారు.అందుకే కష్టాలకు భయపడకుండా ధైర్యంగా పని చేయాలని, మా పార్టీ చాలా ధైర్యంగా, విజ్ఞతతో అన్ని కష్టాలను ఎదుర్కొందని తెలిపారు. మమ్మల్ని బద్దలు కొట్టి కొనుక్కోవాలని ఎన్నో ప్రయత్నాలు చేసినా అది జరగలేదని ఆయన ఎన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలంతా ఇప్పుడు దృఢంగా ఒక కుటుంబంగా మారారు. నేను కార్యకర్తలను కలిసినప్పుడు, వారి దృష్టిలో నాపై ఉన్న ప్రేమను చూసి నేను పొంగిపోయాను. మీరు నన్ను చాలా ప్రేమిస్తారని నాకు తెలుసు, నేను కూడా మిమ్మల్ని చాలా ప్రేమిస్తానని అరవింద్ కేజ్రీవాల్ కార్యకర్తలతో అన్నారు.

# హైడ్రా తాజా నోటీసులు - ఈ సారి టార్గెట్ వారే..!!

నగరం పరిధిలో పార్కులు, ఫుట్ పాత్‌లు, నాలాలు, రోడ్లను ఆక్రమించిన వారిపై హైడ్రా అధికారులు ఫోకస్ పెట్టారు. వారికి హైడ్రా నోటీసులు పంపింది. 15 రోజుల్లోగా వాటిని కూల్చివేయాలని సూచించింది. లేకుంటే చర్యలు తప్పని స్పష్టం చేసింది. హైడ్రా కూల్చివేతల వ్యవహారం రాజకీయంగా కలకలం రేపటంతో కొద్ది రోజులు హైడ్రా శాంతించింది. నివాసం ఉంటున్న కట్టడాలను కూల్చేది లేదని హామీ స్పష్టం చేసింది. కొత్త నిర్మాణాలకు మాత్రం అనుమతి ఇవ్వకుండా ప్రభుత్వం యంత్రాంగానికి ఆదేశాలు ఇచ్చింది.అదే సమయంలో ప్రభుత్వం హైడ్రాకు అదనపు అధికారాలు కట్టబెట్టింది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ బాధ్యత అప్పగించింది. గ్రేటర్ పరిధిలోని అక్రమ కట్టడాలన్నీ కూల్చివేసే అధికారాలను హైడ్రాకు ఇచ్చింది. గ్రేటర్ లో ఆక్రమణల నిర్మూలను వీలుగా జీహెచ్ఎంసీ చట్టంలో పలుమార్పులు చేసింది. జీహెచ్ఎంసీ చట్టంలో మున్సిపల్ శాఖ. 374B ప్రత్యేక సెక్షన్ చేర్చింది. దీంతో బల్దియాతో పాటు 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల పరిధిలో హైడ్రా దూకుడు పెంచనుంది. అక్రమ కట్టడాలకు నోటిసులు జారీ నుంచి కూల్చివేతల వరకు అన్నీ హైడ్రా అమలు చేయనుంది.అందులో భాగంగా హైడ్రా తాజాగా 50 మందికి నోటీసులు జారీ చేసింది. ముందుగా వారితో చర్చించి.. వారి నుంచి నిర్మాణాలకు సంబంధించిన అనుమతి పత్రాల పైన ఆరా తీసింది. లేని వారికి నోటీసులు జారీ చేస్తోంది. నోటీసులు అందుకున్న వారు ఇచ్చే వివరణ ఆధారంగా హైడ్రా తదుపరి చర్యలకు సిద్ధం అవుతోంది. అయితే, ప్రజలు వినియోగించే స్థలాల విషయంలో మాత్రం కఠినంగా ఉండాలని నిర్ణయించింది. చెరువులు, పార్కుల్లో అక్రమ నిర్మాణాలపై ఆదిలో ఉక్కుపాదం మోపిన హైడ్రా... తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో కొంత కాలంగా ఆచితూచి వ్యవహరిస్తోంది. తాజాగా హైడ్రా 50 మందికి నోటీసుల జారీతో ఇప్పుడు హైడ్రా మరో సారి ఎలాంటి అడుగులు వేస్తుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

( మొదటి పేజీ తరువాయి )

# తప్పు చేస్తే పెద్దపెద్దవాళ్లే జైలుకు వెళ్లారు... కేటీఆర్ ఎంత?: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

తప్పు చేస్తే పెద్దపెద్ద వాళ్లే జైలుకు వెళ్లారు... ఇక కేటీఆర్ ఎంత? అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... అమెరికాలో చదువుకున్న కేటీఆర్‌కు కనీసం బుద్ధి లేదన్నారు.మద్యం పాలసీ కేసులో అరెస్టైన కవితకు బెయిల్ వస్తుందని ముందే తెలియడంతో కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు రెండు రోజులు ముందే ఢిల్లీకి వెళ్లారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ఆరోపించారు. ఆ రెండు పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అర్థంలేని విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర సభలో కోమటిరెడ్డి.సీఎం రేవంత్ రెడ్డి తన పుట్టినరోజు వేడుకలను మూసీ నది పక్కన చేసుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర ముగిసిన అనంతరం నాగిరెడ్డిపల్లిలో జరిగిన బహిరంగ సభలో కోమటిరెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ నాయకులు ఉద్యమం సమయం నుంచి నాటకాలు ఆడుతూనే ఉన్నారని మండిపడ్డారు.ఉద్యమం సమయంలో తనకు అగ్గిపెట్టె దొరకలేదని హరీశ్ రావు అన్నారని... ఆ రోజు మనం నమ్మి ఉండవచ్చు... కానీ ఇప్పుడు నమ్మే పరిస్థితి లేదన్నారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే డోజర్లకు అడ్డం పడతామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారని... అలా వస్తే వారి మీది నుంచి డోజర్లను పోనిస్తామని హెచ్చరించారు. తనను జైలుకు పంపిస్తే యోగా చేసి, పాదయాత్ర చేస్తానని కేటీఆర్ చెబుతున్నారని, కానీ ఆయన మోకాళ్ల యాత్ర చేసినా ప్రజలు విశ్వసించరని వ్యాఖ్యానించారు. పదేళ్లు సమయం ఇచ్చినా మూసీని ప్రక్షాళన చేయని బతుకు ఎందుకని ధ్వజమెత్తారు.

# కార్ల రేసింగ్‌తో తెలంగాణకు వచ్చిన ప్రయోజనం ఏంటి?.. కేటీఆర్ పై పొంగులేటి ఫైర్..

కేటీఆర్ పాదయాత్రను స్వాగతిస్తామని తెలిపారు. తప్పులు చేసినవారు భుజాలు తడుముకుంటున్నారని మండిపడ్డారు. తెలంగాణకు కార్ల రేసింగ్‌తో వచ్చిన ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు.ఖమ్మం రూరల్ మండలం కోట నారాయణపురంలో సమగ్ర కుటుంబ సర్వేని పొంగులేటి ప్రారంభించారు. కేక్ కట్ చేసి సమగ్ర కుటుంబ సర్వేని, పరిశీలించారు. ఎన్నికల ముందు కులగణన చేస్తామని రాహుల్ గాంధీ చెప్పారని గుర్తుచేశారు. 75 కాలమ్స్ తో కులగణన సర్వే చేస్తున్నారని తెలిపారు. ఆర్థికంగా భారమైన కులగణన క్షుణ్ణంగా చేస్తామన్నారు. పూర్తి స్థాయిలో ఈరోజు నుంచే సర్వే మొదలైందని మంత్రి క్లారిటీ ఇచ్చారు. సమగ్ర కుటుంబ సర్వేతో ఎవరికి ఏమేం అవసరం ఉన్నాయో ప్రభుత్వానికి తెలుస్తుందన్నారు. ప్రతి ఎన్యుమరేటర్ కి 170 ఇళ్ల వరకు సర్వే చేస్తారని తెలిపారు. ప్రతిరోజూ చేసిన సర్వేని ఆన్లైన్ లో నమోదు చేస్తారని తెలిపారు. దేశంలో ఎక్కడైనా కులగణన చేయాలంటే తెలంగాణ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలన్నారు. కులగణనను అధికారులు బాధ్యతగా నిర్వహించాలన్నారు.

# సీఎం సమోసా మిస్సింగ్ సీఎం కోసం తెప్పించిన సమోసాలు ఎవరు తిన్నారు?... డీఎస్పీతో విచారణ

హిమాచల్ ప్రదేశ్ రాజకీయాల్లో సమోసాలు హాట్ టాపిక్‌గా మారాయి. అక్టోబర్ 21న సైబర్ వింగ్ స్టేషన్ ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు సీఐడీ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం కోసం ప్రత్యేకంగా తెప్పించిన సమోసాలు ఆయనకు చేరకుండానే అయిపోయాయి. ఈ వ్యవహారంపై ప్రభుత్వం సీరియస్ అయింది. దీనిపై డీఎస్పీ స్థాయి అధికారితో విచారణ జరిపించడం చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంలో ఐదుగురు పోలీసులకు షోకాజ్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా సీఎంకు అందించడానికి ప్రత్యేక బాక్సుల్లో సమోసాలు, కేక్‌లు తెప్పించారు. అయితే వీటిని సీఎం కోసం తెప్పించినట్టు ఒక ఎస్ఐకి మాత్రమే తెలుసు. ఆయన ఒక మహిళా ఇన్‌స్పెక్టర్‌కు వీటిని అందించారు. అయితే సీనియర్ అధికారులు ఎవరూ ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వకపోడంతో బాక్సులను ఆమె సీఎం సిబ్బందికి, మెకానికల్ ట్రాన్స్‌పోర్ట్ (ఎంటీ) విభాగం సిబ్బందికి అల్పాహారంగా అందించారని దర్యాప్తులో తేలింది.సమన్వయం లోపం కారణంగా సీఎంకు సమోసాలు చేరలేదన్న విషయం బయటపడింది. ఈ వ్యవహారంపై డీఎస్పీ స్థాయి అధికారితో విచారణ చేపట్టారు. ఈ బాక్సులను పర్యవేక్షించిన మహిళా ఇన్‌స్పెక్టర్ పైఅధికారుల నుంచి ఎలాంటి క్లియరెన్స్ లేకుండానే మెకానికల్ ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి పంపించారని, వాటిని సీఎం సిబ్బందికి వడ్డించారని సీనియర్ అధికారి ఒకరు పేర్కొన్నారు.ఇది ప్రభుత్వ వ్యతిరేక చర్య అని సీఐడీ విడుదల చేసిన నివేదికలో ఒక అధికారి పేర్కొన్నారు. వీవీఐపీ గౌరవానికి వ్యతిరేకంగా జరిగిన నేరమని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్నవారు వారి సొంత ఎజెండా ప్రకారం వ్యవహరించినట్టు కనిపించిందని సీఐడీ నివేదిక పేర్కొంది.

# సెలవు తీసుకుని అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహాలు ప్రారంభించమంటున్న మాజీ సీఎం

రానున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు కార్యకర్తలు హృదయపూర్వకంగా సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం కావడానికి కొన్ని నెలల పాటు సెలవులు తీసుకోవాలని అరవింద్ కేజ్రీవాల్ పార్టీ కార్యకర్తలను కోరారు. బయటి నుంచి వచ్చిన కార్యకర్తలు ఢిల్లీలోని తమ పరిచయస్తులు, బంధువుల స్థలాల్లో మకాం వేసి పార్టీ కోసం పబ్లిసిటీ వర్క్ చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వేరే పార్టీలను గెలవనివ్వకూడదని అరవింద్ కేజ్రీవాల్ అన్నారు.ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులతో చాలా కాలంగా మాట్లాడాలని అనుకుంటున్నానని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. జైలు నుంచి విడుదలయ్యాక మీతో మాట్లాడాలని చాలాసార్లు అనుకున్నాను. కొందరిని కలవలేకపోయినందుకు చింతిస్తున్నట్లు తెలిపారు. గత 2 సంవత్సరాలుగా అత్యంత క్లిష్టమైన దశను దాటారు. దేవుడు తన ప్రియమైన శిష్యులను పరీక్షిస్తాడు. భవిష్యత్తు సవాళ్ల కోసం మనల్ని బలపరచడానికి దేవుడు కష్టాలను పంపుతాడని, దేవుడు గొప్ప కష్టాలను పంపినప్పుడు, దేవుడు మిమ్మల్ని భవిష్యత్తులో గొప్ప పని చేయబోతున్నాడనే సంకేతం అని అన్నారు.అందుకే కష్టాలకు భయపడకుండా ధైర్యంగా పని చేయాలని, మా పార్టీ చాలా ధైర్యంగా, విజ్ఞతతో అన్ని కష్టాలను ఎదుర్కొందని తెలిపారు. మమ్మల్ని బద్దలు కొట్టి కొనుక్కోవాలని ఎన్నో ప్రయత్నాలు చేసినా అది జరగలేదని ఆయన ఎన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలంతా ఇప్పుడు దృఢంగా ఒక కుటుంబంగా మారారు. నేను కార్యకర్తలను కలిసినప్పుడు, వారి దృష్టిలో నాపై ఉన్న ప్రేమను చూసి నేను పొంగిపోయాను. మీరు నన్ను చాలా ప్రేమిస్తారని నాకు తెలుసు, నేను కూడా మిమ్మల్ని చాలా ప్రేమిస్తానని అరవింద్ కేజ్రీవాల్ కార్యకర్తలతో అన్నారు.

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక

శనివారం 09 నవంబర్ - 2024

# ఉద్యోగుల సమస్యలపై.. క్యాబినెట్ సబ్‌కమిటీ



**శాసనసభ /హైదరాబాద్ :** ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ చైర్మన్‌గా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.. సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్.. ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావును నియమించింది. సాధారణ పరిపాలనా శాఖ(జీఏడీ) ముఖ్యకార్యదర్శి ఈ క్యాబినెట్ సబ్ కమిటీ మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సూచనలు చేయాల్సిందిగా కమిటీని ప్రభుత్వం ఆదేశించింది.తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల జేఏసీ.. పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా కరువు భత్యా(డీఏ)ల విడుదల, రెండో వేతన సవరణ సంఘం(పీఆర్సీ) సిఫారసుల మేరకు వేతనాల పెంపు, సప్లిమెంటరీ బిల్లుల క్లియరెన్స్, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) రద్దు తదితర పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్లు వచ్చాయి. ఈ సమస్యల పరిష్కారానికి త్వరలోనే క్యాబినెట్ సబ్ కమిటీని వేస్తామంటూ అక్టోబరు 26న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం ప్రకటించింది. ఆ మేరకు క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి, సిఫారసులు చేయాల్సిందిగా ఆదేశించింది.

# సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం



**శాసనసభ /హైదరాబాద్ :** కుల వృత్తులను పెంపొందించే దిశగా మాజీ ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విమర్శించారు. శుక్రవారం కొత్తపల్లి మండలంలోని బావుపేట బావుచెరువులో చేపపిల్లలను వదిలిన అనంతరం మాట్లాడారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కుల వృత్తుల చేసుకుని బతికేవారి జీవితాలు దుర్భరంగా తయారయ్యాయన్నారు. గంగపుత్రులు, మత్స్యకారుల అభివృద్ధి చెందాలనే కేసీఆర్ ఎండిపోయిన చెరువుల్లోకి నీరు నింపి లక్షల రూపాయల విలువ గల చేపపిల్లలను వేయించారన్నారు. చేపపిల్లల పెంపకం ద్వారా గంగపుత్రులు, మత్స్యకారులకు చేతినిండాపని కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈసారి చేపల పెంపకం తగ్గిపోయిందన్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో రొయ్యల పెంపకానికి ప్రాధాన్యం ఇచ్చి చెరువుల్లో వేయించామన్నారు. చేపలను ఇతర ప్రాంతాలకు సరఫరా చేశామన్నారు. కులవృత్తులను బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిచేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డున పడేసిందన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పిట్టల రవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేని మధు, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సాబీర్ పాషా, మనోహర్, అంజనేయులు, రామనవేని కనకయ్య, తిరుపతిస్వామి, సంపత్ పాల్గొన్నారు.

# తప్పుదారి పట్టించే ఆయుర్వేద మందులను సీజ్ చేసిన టీజీడీసీఏ



**శాసనసభ /హైదరాబాద్ :** తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ వారు తాజాగా మార్కెట్లో విక్రయమవుతున్న MENSET Forte Syr అనే ఆయుర్వేద మందును గుర్తించి, దానిపై తప్పుదోవపెట్టే ఆరోగ్య వాదనలు ఉండటం వల్ల చర్యలు తీసుకున్నారు. ఈ మందు పై ఉన్న లేబల్స్, మెన్స్ట్రుయల్ ప్రాసెస్ సంబంధిత వ్యాధుల్ని, అందులోనూ అసమంజసమైన మెన్స్ట్రుయేషన్, మెనోపాజల్ సింద్రోమ్, అమినోరియా వంటి మేన్స్ట్రుల్ డిసార్డర్లను నయం చేస్తుందని పేర్కొంటూ, డ్రగ్స్ & మ్యాజిక్ రెమిడీస్ (ఆబ్జెక్షనబుల్ అడ్వర్టైజ్‌మెంట్) యాక్ట్, 1954 ని ఉల్లంఘించడాన్ని నిరూపించాయి. ఈ మందును Onus Zaneka, Hardiwar తయారుచేసి, Zaneka Pharmaceuticals Pvt Ltd, Haridwar మార్కెట్లోకి విడుదల చేస్తోంది. గత గురువారం, పెద్దపల్లిలో జరిగిన దాడుల్లో ఈ మందును జప్తు చేసుకున్నారు. అధికారుల ప్రకటన ప్రకారం, ఈ మందు యొక్క లేబెల్‌లో ఇవ్వబడిన ప్రకటనలు నిజం కానివి. “MENSET Forte Syrup మెన్స్ట్రుయేషన్ సంబంధిత సమస్యలను పరిష్కరిస్తుందని చూపించడం ద్వారా ప్రజలను మోసం చేసే ప్రకటనలు చేశాయి. TSDCA డైరెక్టర్ జనరల్, వీ.బీ. కమలసన్ రెడ్డి వెల్లడించిన మేరకు, ఈ ఆయుర్వేద మందు రజస్వల ప్రక్రియలు, మెనోపాజ్ సమస్యలు, అమినోరియా వంటి మెన్స్ట్రుల్ డిసార్డర్లను చికిత్స చేయడానికి అనుగుణమైనదిగా చూపించడాన్ని అవమానంగా పేర్కొన్నారు. ఈ ప్రకటన డ్రగ్స్ & మ్యాజిక్ రెమిడీస్ (ఆబ్జెక్షనబుల్ అడ్వర్టైజ్‌మెంట్) యాక్ట్, 1954 ను ఉల్లంఘించడం అయింది. ఈ దాడిలో TSDCA అధికారులు పెద్దసంఖ్యలో ఆ మందు స్టాక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు, ఎలాంటి ఔషధాలు, నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్స్‌ల పరంగా అనుమానాస్పదంగా తయారు చేస్తున్నట్లయితే, TSDCA Toll-Free Number 1800-599-6969 నంబరుకు సమాచారం ఇవ్వవచ్చు. ఈ టోల్ ఫ్రీ నంబర్ రోజులో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 వరకు అందుబాటులో ఉంటుంది.

# భద్రాచలం రామయ్య భక్తులకు ఇక నుంచి ఆన్‌లైన్‌లో, ఆలయ ఈవో కీలక నిర్ణయం

**శాసనసభ /హైదరాబాద్ :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి భక్తులకు తీపి కబురు. రామయ్య భక్తులు పవిత్రంగా స్వీకరించే అన్న ప్రసాదంపై ఆలయ ఈవో కీలక నిర్ణయం తీసుకున్నారు. అన్నదాన సత్రంలో ఆన్లైన్ సేవల అమలుకు ప్రణాళికను సిద్ధం చేశారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. చాలా కాలంగా ఆలయం వద్ద సంబంధిత అన్నసత్రం ఉద్యోగి భక్తులకు అన్నప్రసాదం టికెట్లు ఇస్తున్నారు. ఆ టికెట్లను తీసుకెళ్లి అన్నదాన సత్రంలో అందిస్తే.. అక్కడి సిబ్బంది భక్తులకు అన్న ప్రసాదం వడ్డించేవారు. ప్రతి రోజూ దాదాపు 1000 మందికి పైగా భక్తులు ఈ అన్న ప్రసాదం అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నారు. భక్తుడికి భోజనం వడ్డించేందుకు ఆలయ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఆన్లైన్ రశీదుల ద్వారా భక్తులందరికీ అన్న ప్రసాదం అందించేందుకు సిద్ధమయ్యారు. వడ్డించాలని ఆలయ అధికారులు నిర్ణయించారు.

# కాంగ్రెస్‌లోకి రావాలని ఎమ్మెల్యేలను దానం రెచ్చగొట్టారు



**శాసనసభ /హైదరాబాద్ :** పెండింగ్‌లో ఉన్న అనర్హత పిటిషన్‌లను పరిష్కరించి తుది నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు గరిష్ఠంగా 3 నెలల సమయం మాత్రమే ఉంటుందని, ఆలోపే నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెసలోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్‌లపై నాలుగువారాల్లో విచారణ ప్రారంభించాలనే సింగిల్ జడ్జి తీర్పుపై రాష్ట్ర అసెంబ్లీ కార్యదర్శి హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఈ అప్పీళ్లపై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం శుక్రవారం విచారణ కొనసాగించింది. పార్టీ మారిన వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద్ తరఫున సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు వాదనలు కొనసాగించారు. తగిన సమయం(రీజనబుల్ టైం) అంటే గరిష్ఠంగా మూడునెలలే అని 'కైశం మేఘాచంద్రసింగ్ ' తీర్పులో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుత కేసులో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెసలో చేరిన ఎమ్మెల్యే దానం నాగేందర్ మిగతా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కూడా కాంగ్రెసలోకి రావాలని బహిరంగంగా రెచ్చగొట్టారని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. అనర్హత గురించి భయపడవద్దని, అనర్హతపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోబోరని దానం చెప్పారని గుర్తుచేశారు. స్పీకర్ అనర్హత పిటిషన్‌లపై ఎలాంటి నిర్ణయం తీసుకోబోరని పార్టీ మారిన ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు ఎలా తెలిసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తరఫున వాదనల కోసం తదుపరి విచారణ సోమవారానికి వాయిదా పడింది.

# జలాలపై జాలీగా.. ఆకాశమే హద్దుగా..

## నీటిపై నుంచి నింగిలోకి ఎగిరిన సీప్లేన్
## సెమీ ట్రయల్ రన్ విజయవంతం
## నేడు సీఎం చేతుల మీదుగా ట్రయల్ రన్
## సీప్లేన్‌లో విజయవాడ నుంచి శ్రీశైలానికి చంద్రబాబు



**శాసనసభ / హైదరాబాద్ :** పర్యాటక రంగానికి ఊపు తెచ్చేందుకు రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా చేపడుతున్న సీప్లేన్ సర్వీసకు శుక్రవారం నిర్వహించిన సెమీ ట్రయల్ రన్ విజయవంతమైంది. విజయవాడ ఇంద్రకీలాద్రి, శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాల మధ్య టెంపుల్ టూరిజానికి మరింత ఆకర్షణ, ఆదరణ తీసుకొచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం సీప్లేన్ సేవలకు శ్రీకారం చుట్టనుంది. 'స్కై మీట్స్ సీ' పేరుతో విజయవాడ-శ్రీశైలం మధ్య ప్రయోగాత్మకంగా చేపడుతున్న సీప్లేన్ సర్వీసుకు సంబంధించిన డెమో కార్యక్రమా (ట్రయల్ రన్)న్ని ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం ప్రారంభిస్తారు. దీనికోసం శుక్రవారం ముందుగానే సెమీ ట్రయల్ రన్ నిర్వహించారు. విజయవాడ ప్రకాశం బ్యారేజ్ నుంచి బయల్దేరిన సీ ప్లేన్ రెండున్నర గంటల్లో శ్రీశైలానికి చేరుకుంది. ఎస్డీఆర్ఎఫ్, పోలీస్, టూరిజం, ఎయిర్ ఫోర్స్ అధికారుల సమక్షంలో సెమీ ట్రయల్ రన్‌ను పరిశీలించారు. కాగా, శనివారం నిర్వహించే ట్రయల్ రన్ సందర్భంగా సీఎం చంద్రబాబు సీప్లేన్‌లో విజయవాడ నుంచి శ్రీశైలం చేరుకుంటారు. సీఎం పర్యటన నేపథ్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా, జేసీ విష్ణు చరణ్, సీఎం కార్యక్రమాల కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. సీప్లేన్ ల్యాండయ్యే ప్రదేశం, పాతాళగంగ బోటింగ్ ప్రదేశం నుంచి రోప్‌వేను పరిశీలించారు. 523 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు 10 స్పెషల్ పార్టీలు, నాలుగు గ్రేహౌండ్స్ బృందాలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు.

# అక్రమార్జనే ధ్యేయం



**శాసనసభ /హైదరాబాద్ :** ప్రజలకు సేవలందించాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు అవినీతికి నిలయాలుగా మా రుతున్నాయి. ప్రజలకు ఏ పని కావాలన్నా కార్యాలయాల్లో చేతులు తడపాల్సిన పరిస్థితులు ఉన్నాయంటే ఆయా కార్యాలయాల్లో పనిచేసే కొందరు ఉద్యోగులు ఎంత అవినీతి కి అలవాటు పడ్డారో అర్థం చేసుకోవచ్చు. ప్ర తినిత్యం వివిధ రకాల పనుల కోసం ప్రభు త్వ కార్యాలయాలకు వచ్చే సామన్యుడి నుం చి కోటీశ్వరుడి వరకు చేతులు తడపందే ఫైళ్లు కదలవనేది అక్షర సత్యంగా మారింది. ఏసీబీ దాడుల్లో పట్టుబడినా లంచావతారుల తీరు మాత్రం కుక్క తోక వంకర అన్న చందంగా ఉంది. తాజాగా గద్వాల జిల్లాకు ఇన్‌చార్జి విద్యాధికారిగా వ్యవహరిస్తున్న రవీందర్ గురువారం రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ విషయం చర్చనీయాంశం అయ్యింది. లంచం తీసుకోవటం నేరం అని బడు ల్లోని చిన్నారులకు విద్యాబుద్ధులు చెప్పే విద్యావస్థలోనే డీఈవో స్థాయి అధికారి లంచం తీసుకోవటంపై విస్మయం కలుగుతుంది. ఈ విధంగానే అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి పెరిగి, కార్యాలయాలకు సామాన్యులు రావాలంటేనే లంచం ఇవ్వాలనే భావన ఉంది. ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా ఏసీబీకి పట్టుబడ్డ ఉద్యోగులు మచ్చుకు కొందరు... 2022 సంవత్సరం జనవరిలో మరికల్ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారి 1 ఎకరం ఏడు గుంటల భూమిని విరాసత్ చేసేందుకు రూ. 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. అదే ఏడాది ఏప్రిల్ నెలలో కల్వకుర్తి విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ అధికారి ట్రాన్స్‌ఫార్మర్ పనికోసం ఒక లక్ష రూపాయలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. 2024 సంవత్సరం జనవరిలో అయిజ పట్టణంలో ఇంటిముందు ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించేందుకు రూ.20 వేలు లంచం తీసుకుంటూ విద్యుత్ ఉద్యోగి ఒకరు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఇదే నెలలో కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయంలో ఓ ఉద్యోగి భూమి పంచనామా చేసిన పత్రాలు రైతు కు అందించేందుకు రూ. 8 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చి క్కాడు. అదే ఏడాది ఫిబ్రవరి నెలలో మహబూబ్‌నగర్ పురపాలిక శాఖలో ఒక ఉద్యోగి రెండు పనులకు ఎంబీలు చేసేందుకు రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికారు. మార్చిలో నారాయణపేట జిల్లా, గుండుమాల్ తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగి ఒకరు రైతు వద్ద మూడు వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. జూన్ నెలలో వనపర్తి జిల్లాకు చెందిన విద్యుత్ అధికారుల ముగ్గురు కొత్తకోట మండలానికి చెందిన రైతువద్ద ట్రాన్స్‌ఫార్మర్ కోసం రూ, 19 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికారు. ఉన్నతాధికారులు వారి కిందిస్థాయిలో పనిచేసే ఉద్యోగులతో లంచండిమాండ్ చేసి, అగ్రిమెంట్ కుదుర్చుకున్న తరువాత పనిచేయించుకున్న అనంతరం వ్యక్తులు, వ్యాపారులు నుంచి డబ్బులు వసూలుచేయిస్తారనే ప్రచారం ఉంది. చిన్న ఉద్యోగి అయినా, పై స్థాయి ఉద్యోగి అయినా లంచం తీసుకోవటం నేరము కాబట్టి చట్టం పరిధిలో కఠినంగా శిక్షింపబడాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రజల్లో అవగాహన పెరగాలి**

అవినీతిని అంతమొందించే విషయంపై ప్రజలల్లో అవగాహన పెరగాలి. ఇప్పుడిప్పుడే ప్రజలు చైతన్యం అవుతున్నారు. ఇంకా చైతన్యం కావలసిన అవసరం ఉంది. గతేడాదికంటే ఈ ఏడాది కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. ప్రజలు అవినీతిని వ్యతిరేకిస్తున్నట్లుగా స్పష్టమవుతోంది.

# ఎక్కువ ధాన్యం వస్తే.. కర్ణాటక, తమిళనాడుకు ఎగుమతి

## బ్యాంకు గ్యారెంటీ ఏపీ కంటే ఇక్కడే చాలా తక్కువ
## రైస్‌మిల్లర్లు సహకరించనిచోట్ల
## మధ్యంతర గోదాముల్లో ధాన్యం నిల్వ
## మంత్రివర్గ ఉపసంఘం భేటీలో మంత్రి ఉత్తమ్




**శాసనసభ / హైదరాబాద్ :** రాష్ట్రంలో అవసరానికి మించి ధాన్యం సేకరణ జరిగితే.. మిగులు ధాన్యాన్ని పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకలకు ఎగుమతి చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఖరీఫ్ ధాన్యం సేకరణ పూర్తయిన తర్వాత ఈ అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. తెలంగాణపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శుక్రవారం రాత్రి పౌరసరఫరాల భవన్‌లో మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయ్యింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ సెక్రటరీ డీఎస్ చౌహాన్‌లు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రైస్‌మిల్లర్లు సహకరించని చోట్ల ధాన్యాన్ని మధ్యంతర గోదాములకు తరలించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ పరిధిలో 30 లక్షల టన్నుల స్థలాన్ని అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. మధ్యంతర గోదాముల్లో నిల్వచేసి, ఆతర్వాత కస్టమ్ మిల్లింగ్ ఇవ్వటంకోసం అదనపు ఖర్చు ఎంతైన ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఈ సీజన్‌లో 1.50 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశముందన్నారు. రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. రాష్ట్రంలో రైస్‌మిల్ ఇండస్ట్రీకి ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మిల్లర్ల నుంచి 100% బ్యాంకు గ్యారెంటీ తీసుకొని.. ధాన్యం అప్పగిస్తున్నారని, ఇక్కడ కేవలం 10% మాత్రమే బ్యాంకు గ్యారెంటీ సిస్టమ్ పెట్టినట్లు ఉత్తమ్ వెల్లడించారు. బ్యాంకు గ్యారెంటీలు, డిఫాల్టర్లకు జరిమానాలు.. ఇతర రాష్ట్రాలకంటే తెలంగాణలో తక్కువే ఉన్నాయనే విషయాన్ని రైస్‌మిల్లర్లు గ్రహించాలన్నారు. మిల్లింగ్ చార్జీలు కూడా రూ.40 నుంచి రూ.50కి పెంచినట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా మిల్లర్లు, అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.

# ఓలా ఈవీ షోరూం కు చెప్పుల దండ.. కస్టమర్ వినూత్న నిరసన..




**శాసనసభ / హైదరాబాద్:** సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలో ఓలా ఈవీ షోరూం దగ్గర కస్టమర్ వినూత్న నిరసనకు దిగారు. బైక్ సర్వీస్ కోసం నెలల తరబడి తిప్పించుకుంటున్నారని మండిపడ్డారు. షోరూం వద్దకు వచ్చిన కస్టమర్ లు షోరూం కు చెప్పుల దండ వేశారు. వినూత్నంగా నిరసన తెలిపారు. బ్యాటరీ రేంజ్ పడిపోవడంతో.. ఓ కస్టమర్ నెలక్రితం షోరూమ్‌లో వాహనాన్ని ఇచ్చాడు. నెల రోజులు అయిపోయినా షో రూమ్ నుంచి స్పందన లేకపోవడంతో సహనం కోల్పోయాడు. రోజూ ఫోన్ చేసి వాహనం గురించి అడిగి సిబ్బంది మాత్రం అతని కాల్స్ కు పట్టించుకోలేదు. దీంతో విసుగు చెందిన కస్టమర్ ఏకంగా షోరూం వద్దకు వచ్చాడు. అయినా అక్కడ సిబ్బంది ఆయన్ను పట్టించుకోలేదు. చివరకు తనతో పాటు తెచ్చుకున్న చెప్పుల దండను షోరూంకి వేసి వినూత్నంగా నిరసన తెలిపారు. దీంతో ఈ వార్త రామ చంద్రపురంలో వైరల్ గా మారింది. కస్టమర్ మాట్లాడుతూ.. ఓలా ఈవీ షోరూంలో కొద్ది రోజుల క్రితం ద్విచక్ర వాహనం తీసుకున్నాని తెలిపారు. బ్యాటరీ రేంజ్ పడిపోవడంతో షోరూంలో బైక్ ను సర్వీస్ కు ఇచ్చా అన్నాడు. అయితే నెలల తరబడి కాల్ చేసినా ఎవరూ స్పందించడం లేదని మండిపడ్డారు. రోజూ షోరూం కు వచ్చి వెళుతున్నానని మండిపడ్డారు. ఒకటి కాదు రెండు కాదు నెల రోజులు అయినా యాజమాన్యంలో స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశాడు. అందుకే చెప్పుల దండతో వినూత్నంగా నిరసన తెలిపానని పేర్కొన్నాడు. ఇంత జరుగుతున్నా బైక్ గురించి యాజమాన్యం ఎటువంటి వివరాలు ఇవ్వడం లేదని మండిపడ్డాడు. ఇప్పటి కైనా తన బైక్ సర్వీసింగ్ చేసి తిరిగి ఇవ్వాలని లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించాడు.

# వచ్చే నాలుగేళ్లలో బీఆర్ఎస్ నేతలకు సినిమా చూపెడతాం.. మైనంపల్లి మాస్ వార్నింగ్



**శాసనసభ / హైదరాబాద్:** బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ కోసం ఐదేళ్లు ఏం చేయలేదని..మాటలతో మభ్య పెట్టీ ఓట్ల రాజకీయం చేశారని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సంచలన ఆరోపణలు చేశారు. ఇవాళ(శుక్రవారం) సిద్దిపేట పట్టణ పరిధిలోని టీహెచ్ఆర్ నగర్‌లో వివిధ పార్టీల నుంచి పలువురు నేతలు, కార్యకర్తలు మైనంపల్లి హనుమంతురావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో ఏసీపీ మధు కేక్ కట్ చేశారు. జిల్లా కేంద్రంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతురావు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఎలాంటి కష్టం వచ్చిన గుండెల్లో పెట్టుకుంటామని అన్నారు. కాంగ్రెస్ కుటుంబ సభ్యులుగా కాపాడుకుంటామని తెలిపారు. సిద్దిపేట జిల్లా పోలీస్ కుటుంబ సభ్యులకు త్వరలోనే బట్టలు పంపిణీ చేస్తామని అన్నారు. “నేడు రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా 10 చీరెలు పంపిణీ చేశా. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన బతుకమ్మ చీరెలు పెద్ద స్కాం. వచ్చే నాలుగేళ్లలో బీఆర్ఎస్ నేతలకు సినిమా చూపెడతాం. శ్రీలంక, బంగ్లాదేశ్ తరహాలో తెలంగాణ రాష్ట్రం కావద్దనే సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములను, వక్ఫ్ బోర్డు భూములను అమ్ముకుంది. బీఆర్ఎస్ నేతలు లక్షల కోట్లకు ఎదిగారు.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

శాసనసభ

శనివారం 09 నవంబర్ - 2024

## అవును.. అనారోగ్యంతో బాధపడుతున్నా: శివరాజ్‌కుమార్



కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం అందుకు సంబంధించిన చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపారు. తాజాగా ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. కన్నడతో పాటు, ఇతర భాషల చిత్రాల్లోనూ నటిస్తున్నారు. ప్రస్తుతం తన కొత్త చిత్రం 'భైరతి రంగల్' ప్రమోషన్‌లో బిజీగా ఉన్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ నవంబరు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "నా ఆరోగ్య సమస్య గురించి తొలిసారి తెలిసి ఎంతో భయపడ్డాను. అభిమానులు, ప్రజలు కలవరపడటం నాకు ఇష్టం లేదు. దాన్ని ధైర్యంగా ఎదుర్కొనేలా ఆత్మవిశ్వాసాన్ని పొందాను. ఇప్పుడంతా బాగానే ఉంది. అభిమానులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను అబద్ధం చెప్పను. నేను కూడా మనిషినే కదా. నాకు సమస్యలు వస్తుంటాయి. నాకు వచ్చిన అనారోగ్యానికి సంబంధించి ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నాను. ఇప్పటికే నాలుగు సెషన్ల ట్రీట్‌మెంట్ పూర్తయింది" అని శివ రాజ్‌కుమార్ అన్నారు. మరోవైపు అనారోగ్య సమస్యల కారణంగా.. ఒప్పుకొన్న సినిమాలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని భావిస్తున్నట్లు చెప్పారు. కొత్త సినిమాల షూటింగ్స్‌తో పాటు, విడుదలకు సిద్ధమైన వాటి ప్రచార కార్యక్రమాల్లో నిర్విరామంగా పాల్గొంటున్నట్లు తెలిపారు. శస్త్రచికిత్స నిమిత్తం అమెరికా వెళ్లనున్నట్లు చెప్పిన రాజ్‌కుమార్.. ఆ తర్వాత నెల రోజులపాటు విశ్రాంతి తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. తాను నటిస్తున్న చిత్రాల దర్శకులు, నిర్మాతలకు ఈ విషయం తెలుసని, అందుకు తగినట్లు షెడ్యూల్స్ సిద్ధం చేసుకున్నారని వివరించారు. గత కొంతకాలంగా సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలకు చెక్‌పెట్టే ఉద్దేశంతోనే తన ఆరోగ్య సమస్యను బయటకు చెబుతున్నట్లు స్పష్టం చేశారు. రాబోయే రెండు నెలల్లో అన్నీ సర్దుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక సినిమాల విషయానికొస్తే 60ఏళ్ల శివరాజ్‌కుమార్ 'ఉత్తరకాండ', '45', 'భైరవుడు', రామ్‌చరణ్–బుచ్చిబాబుల చిత్రాల్లో నటిస్తున్నారు.

## చిత్రపరిశ్రమలో ఎవరూ ఎవరికీ సపోర్ట్ చేయరు: నిర్మాత దిల్‌రాజు



కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన చిత్రం 'క'. తాజాగా ఈ సినిమా సక్సెస్‌మీట్ హైదరాబాద్‌లో జరిగింది. ఇందులో పాల్గొన్న నిర్మాత దిల్‌రాజు కీలక వ్యాఖ్యలు చేశారు. చిత్రపరిశ్రమలో ఎవరూ ఎవరికీ సాయం చేయరన్నారు. మనల్ని మనమే నిరూపించుకోవాలని చెప్పారు."ఇటీవల 'క' ప్రెస్‌మీట్‌లో కిరణ్ అబ్బవరం చేసిన వ్యాఖ్యలు విన్నా. అదే విధంగా నిన్న ఒక హీరో కూడా సెలబ్రిటీలు ఎవరూ తమ చిత్రాన్ని సపోర్ట్ చేయడానికి రావడం లేదన్నాడు. చిత్రపరిశ్రమలో మిమ్మల్ని మీరే నిరూపించుకోవాలి. ఎవరో ఏదో అన్నారని భయపడకూడదు. టాలెంట్ ఉంటే తప్పకుండా సక్సెస్ అవుతారు. ఇక్కడ కేవలం టాలెంట్‌కే పెద్ద పీట వేస్తారు. కష్టపడ్డారు కాబట్టే 'క' ఇంతటి విజయం సాధించింది. ట్రోల్స్ గురించి వస్తే.. దాదాపు 50 ఏళ్ల క్రితం పల్లెటూర్లలో ఉండేవాళ్లు ఖాళీగా కూర్చొని ఇతరుల గురించి మాట్లాడుకునేవారు. వాళ్లు అదృష్టవంతులు. ఆ రోజుల్లో సోషల్‌మీడియా లేదు కాబట్టి ఆ విషయాలు ఊరిలోనే ఆగిపోయాయి. ఇప్పుడు సోషల్‌మీడియా ఉండటం వల్ల ప్రపంచానికి తెలుస్తోంది. దానివల్ల నీకు ఏమీ జరగదు. పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు""కిరణ్.. నీ సక్సెస్ మాట్లాడాలి. ఎప్పుడూ ఎమోషనల్ కావద్దు. ఎందుకంటే నీ వద్ద టాలెంట్ ఉంది. ఎక్కడో చిన్న గ్రామంలో పుట్టి.. నిన్ను నువ్వు నమ్ముకుని పరిశ్రమలోకి అడుగుపెట్టి తొలి ప్రయత్నంలోనే విజయం సాధించావు. నేను కూడా పల్లెటూరు నుంచి వచ్చి ఈ స్థాయిలో నిలబడ్డా. ఇక్కడ హార్డ్‌వర్కే మనల్ని నిలబెడుతుంది. ఎవరూ వెనక్కి లాగరు. సపోర్ట్ చేయరు. సెలబ్రిటీలు రాలేదంటున్నారు.. ఎవరి బిజీ వాళ్లది. వాళ్లు వచ్చారా? లేదా? అనేది ముఖ్యం కాదు. నీ సినిమాని ప్రేక్షకుల్లోకి ఎలా తీసుకువెళ్లావనేది ముఖ్యం. కాబట్టి ఇండస్ట్రీలోకి వచ్చే ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గ్రహించి కష్టపడి వర్క్‌చేయాలి" అని దిల్ రాజు తెలిపారు.

## 'కంగువ' సెన్సార్ పూర్తి




కోలీవుడ్ స్టార్ నటుడు సూర్య తన తదుపరి సినిమాని శివ దర్శకత్వంలో చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ సినిమాకి మూవీ మేకర్స్ 'కంగువ' అనే టైటిల్ ని లాక్ చేసారు. ఈ యాక్షన్ డ్రామా గత జన్మల కాన్సెప్ట్తో రూపొందింది. ఈ సినిమా నవంబర్ 14న విడుదల కానుంది. ఈ సినిమా అన్ని భాషలలో 3%ఱ% ఫార్మటు లో విడుదల కానుంది. మూవీ మేకర్స్ ఇటీవలే ఈ సినిమా ప్రమోషన్స్ ని ప్రారంభించారు. లేటెస్ట్ రిపోర్ట్స్ ప్రకారం, ఈ సినిమా సెన్సార్ ఫార్మాలిటీస్ ని పూర్తి చేసుకున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో దిశా పాటని కథానాయికగా నటిస్తుంది. బాబీ డియోల్, యోగి బాబు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. అత్యంత భారీ బడ్జెట్తో రూపొందిస్తున్న ఈ చిత్రం యొక్క బడ్జెట్ మూడు వందల కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఈ మాగ్నమ్ ఓపస్ విడుదల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో సూర్య ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారు. భారీ బడ్జెట్ ఎంటర్టైనర్ని స్టూడియో గ్రీన్ మరియు యువి క్రియేషన్స్ సంయుక్తంగా ఈ సినిమాని నిర్మిస్తున్నాయి.

## 'సిటడెల్' వరుణ్ సెమీ న్యూడ్ సీన్‌పై నెటిజన్ జోక్.. స్పందించిన హీరో

వరుణ్ ధావన్ – సమంత నటించిన వెబ్ సిరీస్ 'సిటడెల్: హనీ బన్నీ'. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సిరీస్ ప్రశంసలు అందుకుంటోంది. ఇందులో ఓ ఎపిసోడ్‌లో వరుణ్ ధావన్ సెమీ న్యూడ్‌లో కనిపించే సంగతి తెలిసిందే. ఆ సన్నివేశంపై ఓ అభిమాని సరదాగా పోస్ట్ పెట్టారు. దీనికి ఈ హీరో కూడా అంతే హాస్యాస్పదమైన రిప్లై ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఇద్దరి పోస్ట్‌లు నెటిజన్లను ఆకర్షిస్తున్నాయి. వరుణ్ సెమీ న్యూడ్ న్నివేశం గురించి అభిమాని పోస్ట్ చేస్తూ.. 'ఇప్పటివరకు సిటడెల్‌లో మూడు ఎపిసోడ్‌లు చూశాను. చాలా బాగుంది. వరుణ్, సమంత ఇద్దరూ వారి యాక్షన్‌తో అదరగొడుతున్నారు. కానీ, వరుణ్‌ని చూస్తే బాధగా ఉంది.. ఎందుకంటే ప్రతి దర్శకుడు అతడిని నగ్నంగా చూపిస్తున్నారు' అని పేర్కొన్నాడు. ఈ పోస్ట్‌కు వరుణ్ రిప్లై ఇస్తూ.. 'ఈ మొత్తం సిరీస్‌లో నేను ఎక్కువశాతం పూర్తిగా డ్రెస్ వేసుకున్నాను. అది కూడా చూడండి' అంటూ నవ్వుతున్న ఎమోజీలను జోడించారు. బాలీవుడ్ అగ్ర దర్శక ద్వయం రాజ్ అండ్ డీకే 'సిటడెల్: హనీ బన్నీ'కు దర్శకత్వం వహించారు. స్పై థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా నవంబర్7 నుంచి అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం ఈ సిరీస్‌ను విమర్శకులు కూడా ప్రశంసిస్తున్నారు. బాలీవుడ్ నటీనటులు దీనిపై పోస్ట్‌లు పెడుతున్నారు. సమంత తన ఇన్‌స్టా వేదికగా వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నారు. మరోవైపు వరుణ్ కూడా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ అభిమానుల పోస్ట్‌లకు రిప్లైలు పెడుతూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు. మయోసైటిస్ కారణంగా తాను ఈ వెబ్ సిరీస్‌ను తిరస్కరించాలని అనుకున్నట్లు సమంత గతంలో చెప్పారు. ఒక్కోరోజు ఆరోగ్యం సహకరించకపోయినా ఉదయం నాలుగు గంటలకే షూట్‌కు వెళ్లేవారని.. అప్పటినుంచి మధ్యాహ్నం వరకు యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణలో పాల్గొన్నట్లు చెప్పారు. షూటింగ్ మొత్తం చాలా కష్టంగా గడిచిందని పేర్కొన్నారు.





## చీర కట్టిన, స్కార్ట్ వేసిన అందాల ఆరబోయడం దిశా పటానీకి కామన్.

బాలీవుడ్ టాప్ హీరోయిన్లలో దిశా పటానీ కూడా ఒకరు. మోడల్‌గా కెరర్ ప్రారంభించిన దిశా పటానీ ఆ తర్వాత హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. దిశా పటానీ బాలీవుడ్ సినిమాలతో పాటు, తెలుగులో కూడా నటించింది. దిశా పటానీ బాలీవుడ్‌లో తనకంటూ సపరేటు క్రేజ్‌ను క్రియేట్ చేసుకుంది. దిశా పటానీ తెలుగులో కూడా నటించింది. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'లోఫర్' సినిమాలో హీరోయిన్‌గా దిశా పటానీ నటించింది. ఈ సినిమాలో మెగా హీరో వరుణ్ తేజ్ హీరోగా నటించాడు. బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ కావడంతో తెలుగులో పెద్దగా అవకాశాలు దక్కలేదు. దీంతో కేవలం బాలీవుడ్ సినిమాల్లో మాత్రమే సందడి చేస్తోంది. ఇటీవల ప్యాన్ ఇండియా హీరో ప్రభాస్ హీరోగా నటించిన కల్కి పాత్రలో దిశా పటానీ కీలక పాత్రలో కనిపించింది. 'కల్కి' సూపర్ హిట్ కావడంతో దిశా పటానీ పేరు మరోమారు బాలీవుడ్‌లో మార్మోగిపోతుంది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే దిశా పటానీ, తన లేటెస్ట్ ఫొటోలను ఎప్పటికప్పుడు అభిమానుల ముందుంచుతుంది. దిశా పటానీ అందాలకు ప్రత్యేకమైన అభిమానులున్నారంటే అతిశేయోక్తి కాదు. అందాల ఆరబోతకు దిశా పటానీ పెట్టింది పేరు. చీర కట్టిన, స్కార్ట్ వేసిన అందాల ఆరబోయడం దిశా పటానీకి కామన్. దిశా పటానీ జిమ్ వీడియోలకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉందంటే అమ్మడు ఏ రేంజ్‌లో అందాలు ప్రదర్శిస్తుందో అర్థం చేసుకోవచ్చు. హాట్ హాట్ ఫోజులతో దిశా పటానీ కుర్రాళ్ల గుండెల్లో సెగలు పుట్టిస్తోంది. అందాల వడ్డింపులో రెచ్చిపోతూ రచ్చ చేస్తుంది.

## కెప్టెన్‌తో వాగ్వాదం చేయడంతో వేటు.. స్పందించిన అల్జారీ జోసెఫ్!



మైదానంలోనే కెప్టెన్‌తో వాగ్వాదానికి దిగి విమర్శలు ఎదుర్కొంటున్న విండీస్ పేసర్ అల్జారీ జోసెఫ్ కు ఆ దేశ క్రికెట్ బోర్డు షాక్ ఇచ్చింది. రెండు మ్యాచుల్లో ఆడకుండా నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇంగ్లండ్‌తో జరిగిన మూడో వన్డే మ్యాచ్‌లో కెప్టెన్ షై హోప్‌తో ఫీల్డింగ్ సెటప్ విషయంలో అల్జారీ గొడవకు దిగాడు. తన ఓవర్ ముగిసిన వెంటనే డగౌట్‌కు వెళ్లిపోయాడు. దీంతో కాసేపు వెస్టిండీస్ 10 మందితోనే ఆడాల్సిన పరిస్థితి ఎదురైంది. అనంతరం మైదానంలోకి వచ్చిన అల్జారీ మళ్లీ బౌలింగ్ చేశాడు. ఆ సమయంలో ఫీల్డింగ్ తప్పిదాలకు పాల్పడ్డాడు. పది ఓవర్లు వేసిన జోసెఫ్ 45 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. కానీ, దీనిపై మ్యాచ్ అనంతరం ప్రధాన కోచ్ డారెన్ సామీ అసహనం వ్యక్తంచేశాడు. ఇలాంటివాటిని ప్రోత్సహించనని గట్టిగా బదులిచ్చాడు. జోసెఫ్ కూడా తన ప్రవర్తనపై క్షమాపణలు తెలిపాడు. అయినా సరే, మైదానంలో జరిగిన దానిపై క్రికెట్ బోర్డు తీవ్రంగా స్పందించింది."అల్జారీ జోసెఫ్ ప్రవర్తన నిబంధనలకు విరుద్ధం. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించకపోతే ఎంతటి వారిపైనైనా చర్యలు తప్పవు. మున్ముందు ఎవరూ ఇలాంటి తప్పిదాలకు పాల్పడకుండా ఉండాలనే ఉద్దేశంతో జోసెఫ్ విషయంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. తదుపరి రెండు మ్యాచుల్లో ఆడకుండా బ్యాన్ విధిస్తున్నాం" అని విండీస్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. డారెన్ సామీ మాట్లాడుతూ.. "బౌలర్ ప్రవర్తన ఆమోదయోగ్యం కాదు. మైదానంలో మనమంతా స్నేహితులుగా పోరాడాలి. నా హయాంలో ఇలాంటి సంప్రదాయాలను అస్సలు అనుమతించను. దీని గురించి జట్టు సమావేశాల్లోనూ చర్చిస్తాం" అని తెలిపాడు. అల్జారీ క్షమాపణలు.."ఆటపై నా నిబద్ధత ఎప్పుడూ ఉన్నతస్థాయిలోనే ఉంటుంది. కెప్టెన్ షై హోప్‌నకు వ్యక్తిగతంగా క్షమాపణలు చెబుతున్నా. సహచరులు, మేనేజ్‌మెంట్‌కు సారీ. అలాగే వెస్టిండీస్ క్రికెట్ అభిమానులకు క్షమాపణలు చెబుతున్నా" అని జోసెఫ్ వెల్లడించాడు. స్వదేశంలో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో ఇంగ్లండ్‌ను వెస్టిండీస్ చిత్తు చేసింది. 2–1 తేడాతో విండీస్ సిరీస్‌ను కైవసం చేసుకుంది.

## దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్..సూర్య వీడియో.. ఆ ఇద్దరి ఎంట్రీ ఖాయమేనా?



దక్షిణాఫ్రికాతో నాలుగు టీ20ల సిరీస్ కోసం భారత్ సన్నద్ధమైంది. ఈక్రమంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ చెఫ్ అవతారం ఎత్తాడు. అయితే, అతడు ఓ వంటకం గురించి చెప్పాడు. కానీ, అది తినేది కాదు. మైదానంలోకి దిగేందుకు సిద్ధమయ్యే భారత జట్టు గురించి సూర్య వెల్లడించాడు. ఆ వీడియోను బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. తాను తయారు చేయబోయే రెసిపీ గురించి ఆసక్తికరంగా సూర్య విశ్లేషించాడు."హాయ్ ఫ్రెండ్స్.. నేను మీకోసం రెండు అద్భుతమైన రెసిపీలను (ప్లేయర్లను) తీసుకొచ్చా. మైదానంలో బరిలోకి దిగేందుకు మాత్రమే. మొదటగా.. ఒకరు అద్భుతమైన బౌలర్. మరొకరు సూపర్ బ్యాటర్. ఫాస్ట్ బౌలర్ అంటే బలంగా ఉండాలి. తెలివిగా వ్యవహరించాలి. ఆ రెండు గుణాలు మనోడిలో ఉన్నాయి. అతడే వైశాఖ్ విజయ్‌కుమార్. ఇక రెండో రెసిపీకి ఎంతో ధైర్యం ఉంది. ఆత్మవిశ్వాసం ఎక్కువ. ఎల్లవేళలా అతనిలో ఉత్సాహం కనిపిస్తుంది. ఫుట్‌వర్క్ మసాలా చాలా బాగుంటుంది. రుచికరమైన చట్నీ లాంటి ఏకాగ్రత... పసందైన పొడులు మాదిరిగా షాట్లు కొట్టే టైమింగ్ అతడి సొంతం. ఆ రెండో ఆటగాడు రమణ్‌దీప్ సింగ్. తప్పకుండా వారిద్దరి నుంచి అద్భుతమైన ఆట వస్తుందని భావిస్తున్నా" అని సూర్య తెలిపాడు.

## నేటి నుంచే భారత్-దక్షిణాఫ్రికా టీ20 పోరు



టీమిండియా దక్షిణాఫ్రికా పర్యటన శుక్రవారం (నవంబర్ 8) నుంచి ప్రారంభం కానుంది. ఈ టూర్లో టీమిండియా దక్షిణాఫ్రికాతో మొత్తం 4 టీ20ల సిరీస్ ఆడనుంది. భారత్కు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహించనున్నాడు. ఆతిథ్య జట్టుకు ఐడాన్ మార్క్రామ్ కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. తొలి మ్యాచ్ నవంబర్ 8న రాత్రి 8:30 గంటలకు (భారతీయ కాలమానం ప్రకారం) ప్రారంభం కానుంది. అంతకు ముందు 8 గంటలకు టాస్ వేయనున్నారు. ఈ మ్యాచ్ స్పోర్ట్స్ 18 నెట్వర్క్ ఛానెల్లలో ప్రసారమవుతుంది. అలాగే మొబైల్లో %జీఅశీ% యాప్ ద్వారా లైవ్ మ్యాచ్ ను వీక్షించవచ్చు. గతంలో టీమిండియా గత ఏడాది దక్షిణాఫ్రికాలో పర్యటించింది. అప్పుడు కూడా సూర్యకుమార్ యాదవ్ భారత కెప్టెన్గా ఉన్నాడు. అయితే 3 మ్యాచ్ల సిరీస్ని భారత్ గెలవలేకపోయింది. సిరీస్ 1–1తో సమమైంది. ఒక మ్యాచ్ రద్దు అయ్యింది. ఈ ఏడాది కెప్టెన్గా సౌతాఫ్రికా పర్యటనకు వెళ్లడం సూర్యకు ఇది రెండోసారి. కాబట్టి దక్షిణాఫ్రికాలో భారత్కు సిరీస్ని గెలిపించే బాధ్యత కెప్టెన్ పైనే ఉంది. కెప్టెన్సీతో సహా యువ ఆటగాళ్ల ను సూర్య ఎలా నడిపిస్తాడన్నదానిపై క్రికెట్ అభిమానులు దృష్టి సారించారు.

## శాంసన్ సెంచరీ.. సౌతాఫ్రికా టార్గెట్ ఎంతంటే..?



సౌతాఫ్రికా–భారత్ మధ్య జరుగుతున్న తొలి టీ20లో భారత్ భారీ స్కోరు చేసింది. 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 202 పరుగులు సాధించింది. భారత్ బ్యాటింగ్‌లో ఓపెనర్ సంజూ శాంసన్ సెంచరీతో చెలరేగాడు. దీంతో.. భారత్ భారీ స్కోరు చేయగలిగింది. శాంసన్ ఇన్నింగ్స్‌లో 10 సిక్సులు, 7 ఫోర్లు ఉన్నాయి. 50 బంతుల్లో 107 పరుగుల అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో.. ఒకే మ్యాచ్‌లో 10 సిక్సులు కొట్టి రోహిత్ శర్మ రికార్డును బ్రేక్ చేశాడు. భారత్ బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ (7) పరుగులు చేసి పెవిలియన్‌కు చేరుకోగా.. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ (21) పరుగులతో పర్వాలేదనిపించాడు. తిలక్ వర్మ కూడా (33) పరుగులతో రాణించాడు. హార్దిక్ పాండ్యా (2), రింకూ సింగ్ (11), అక్షర్ పటేల్ (7), అర్ష్‌దీప్ సింగ్ (5) పరుగులు చేశారు. ఆ తర్వాత.. పాట్రిక్ క్రుగర్, పీటర్, కేశవ్ మహరాజ్, మార్కో జాన్సెన్ తలో వికెట్ సంపాదించారు. సౌతాఫ్రికా ముందు 203 పరుగుల భారీ లక్ష్యాన్ని ముందుంచారు.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918

Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
T.Satyanarayana
Cell: 93953 85229
86887 83383
HMDA, DTCP,
Layout Approvals,
Building Permissions,
Construction Drawing,
Estimations,
Valuations
RERA Approvals,
All GHMC Works,
We Undertake Building,
Constructions & Development,
Bank Loans
Building Elevation Designs
# K P Towers,Above Telangana State Co-Operative Apex bank,
Brahmanapally road,Ragannaguda,Turkayamijal, Rangareddy-Dist-501510.

తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| శనివారం 09 నవంబర్ - 2024 || పేజీలు : 4

# యాదగిరిగుట్ట ఆలయానికి ప్రత్యేక బోర్డు

హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో ప్రత్యేక పాలకమండలిని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. టీటీడీ స్థాయిలో ప్రాధాన్యం ఉండేలా దీనిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా..యాదాద్రిని ఇకనుంచి యాదగిరిగుట్టగా పిలవాలని, ఈ మేరకు అన్ని రికార్డుల్లోనూ పేరును అధికారికంగా మార్చాలని అధికారులకు సూచించారు. శుక్రవారం ముఖ్యమంత్రి తన పుట్టినరోజును పురస్కరించుకుని లక్ష్మీనృసింహుడిని దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రెసిడెన్షియల్ సూట్‌లో వైటీడీఏ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా.. ఆలయానికి సంబంధించిన పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు వారంలోగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. భూసేకరణ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గతంలో మాదిరిగా భక్తులు కొండపైన నిద్రించేందుకు చర్యలు చేపట్టాలని, పాత ఆచారాల పునరుద్ధరణలో భాగంగా ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. దేవస్థానానికి సంబంధించిన గోశాలలో గోవుల సంరక్షణకు అవసరమైతే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. 2025లో జరగనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల నాటికి ప్రధానాలయ విమాన గోపురానికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి ఆలయాన్ని దర్శించుకునేందుకు హెలికాప్టర్‌లో వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి.. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి, నకిరేకల్ ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశం స్వాగతం పలికారు. అనంతరం ప్రెసిడెన్షియల్ సూట్‌కు వెళ్లి 20నిమిషాల తర్వాత సీఎం కాన్వాయ్



కొండపైకి బయలుదేరింది. విష్ణుపుష్కరిణిలో స్నాన సంకల్పం చేసిన సీఎం.. తూర్పు రాజగోపురం ఎదురుగా స్వామివారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి అఖండ దీపారాధన తర్వాత కొబ్బరికాయ సమర్పించారు. త్రితల గోపురం వద్దకు చేరుకోగానే ఆలయ అర్చకులు సీఎంకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం అంతరాలయంలోని స్వయంభువులను దర్శించుకున్న ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలుచేశారు. ఈ సందర్భంగా వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ప్రెసిడెన్షియల్ సూట్‌కు చేరుకున్న సీఎం... మంత్రులు, సీఎస్, అధికారులతో కలిసి వైటీడీఏ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డికి స్థానిక నేతలంతా శుభాకాంక్షలు తెలిపేందుకు క్యూ కట్టడంతో పరిస్థితి అదుపుతప్పి గందరగోళం నెలకొంది. తూర్పు రాజగోపురం వెళ్లేందుకు సీఎం, మంత్రులు నేతలను తోసుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఎదురైంది. అక్కడున్న నేతలంతా కూడా ఒకేసారి ఆలయంలోకి చొచ్చుకుపోయేందుకు ప్రయత్నించగా... మంత్రి కొండా సురేఖ అతి కష్టమ్మీద ప్రధానాలయంలోకి వెళ్లారు. సీఎం, మంత్రులతో పాటు కొంతమంది నేతలు ఆలయంలోకి చొచ్చుకుపోగా, మరికొంతమంది వెళ్లే ప్రయత్నాన్ని అదుపు చేయలేక కొద్దిసేపు ద్వారబంధనం చేశారు. తిరిగి ఉత్తర ద్వారం నుంచి సీఎం బయటకు వచ్చేటప్పుడు కూడా ఇదే పరిస్థితి పునరావృతమైంది.

# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రేవంత్ రెడ్డి సర్కారు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీనియర్ నేత కె కేశవరావు సభ్యులుగా కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇటీవల ఉద్యోగులు జేఏసీ నేతలు, ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమై పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కేబినెట్ సబ్ కమిటీ వేసి.. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారికి సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే తాజాగా కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైంది. కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుపై తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నేతలు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. త్వరగా సమావేశాలు ఏర్పాటు చేసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కాగా, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులకు 3.64 శాతం కరవు భత్యం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. డీఏ పెంపు 2022 జులై ఒకటో తేదీ నుంచి వర్తిస్తుందని వెల్లడించింది. నవంబర్ జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపులు చేయనున్నారు. 2022 జులై 1 నుంచి



2024, అక్టోబర్ 31 వరకు డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనున్నారు. 2025 మార్చి 31వ తేదీ లోపు పదవీ విరమణ చేసే ఉద్యోగులకు డీఏ బకాయిలు 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు 10 శాతం ప్రాన్ ఖాతాకు జమ చేస్తారు. 90 శాతం 2025 ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నారు. జీపీఎఫ్ ఖాతాలు లేని ఫుల్ టైం కంటింజెంట్ ఉద్యోగులకు 2025 ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేస్తారు. విశ్రాంత ఉద్యోగులకు డీఏ బకాయిలు 2025 జనవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# సర్వేతో ప్రజల అవసరాలేంటో తెలుస్తాయ్

హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేతో ప్రజలకు ఏమేం అవసరాలు ఉన్నాయో ప్రభుత్వానికి తెలుస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి పంచాయతీ పరిధిలోని కోటనారాయణపురం గ్రామంలో ఆయన సర్వేకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడైనా కులగణన చేయాలంటే తెలంగాణ రాష్ట్రం మోడల్‌గా నిలుస్తుందని తెలిపారు. ప్రతీ ఎన్యూమరేటర్ 170 ఇళ్ల వరకు సర్వే చేస్తారని, 75



కాలమ్‌లతో కులగణన సర్వే చేస్తున్నట్లు పేర్కొన్నారు. అధికారులు, ఉద్యోగులు ఏ చిన్న పొరపాటు, తప్పిందం జరగకుండా పూర్తి పారదర్శకంగా సర్వే పూర్తి చేయాలని సూచించారు.

# హైదరాబాద్ సీపీ డీపీతో వాట్సాప్ కాల్స్ సైబర్ కేటుగాళ్ల నయా ఎత్తుగడ

## అలాంటి కాల్స్‌కు స్పందించకండి : సీపీ సీవీ ఆనంద్ సూచన

హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి : డిజిటల్ అరెస్టుల పేరిట నయా దందాకు తెరలేపిన సైబర్ మాయగాళ్లు..జనాన్ని భయపెట్టేందుకు కొత్త ఎత్తుగడను అమలు చేస్తున్నారు. పోలీసు అధికారుల చిత్రాలను డిస్‌ప్లే పిక్చర్(డీపీ)గా పెట్టుకుని వాట్సాప్ కాల్స్ చేస్తూ జనాన్ని బురిడీ కొట్టించాలని చూస్తున్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌కు చెందిన పలువురికి నగర పోలీసు కమిషనర్(సీపీ) సీవీ ఆనంద్ చిత్రం డీపీగా ఉన్న వాట్సాప్ నెంబర్ నుంచి శుక్రవారం కాల్స్ వచ్చాయి. ఆ ఫోన్ నెంబర్ పాకిస్తాన్ కంట్రీ కోడ్(o92)తో ప్రారంభం కావడం గమనార్హం. భారతదేశ నెంబర్లు o91 కంట్రీ కోడ్‌తో ప్రారంభమవుతాయి. కాగా, సీపీ చిత్రం డీపీగా ఉండడం, ఫోన్ నెంబర్ అనుమానాస్పదంగా ఉండడంతో ఆ కాల్స్‌కు స్పందించని కొందరు విషయాన్ని సైబర్ క్రైమ్‌తోపాటు సీపీ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన సీపీ సీవీ ఆనంద్.. తన ఫోటో డీపీగా ఉ



న్న నెంబర్ నుంచి వచ్చే కాల్స్‌కు స్పందించవద్దని, సైబర్ నేరగాళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన చేశారు. ఏమైనా అనుమానాలు ఉంటే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930, డయల్-100/122 నంబర్లకు ఫోన్ చేసి పోలీసులను సంప్రదించాలని కోరారు.

# మూసి ప్రక్షాళన కాదు..

## ఫార్మాను రద్దు చేయండి



### ముఖ్యమంత్రిని ప్రశ్నించిన కవుల సరస్వతి

### కోదండ రెడ్డి రైతుల వైపా.. ప్రభుత్వం వైపా

### మీ సొంత భూములలో ఫార్మా కంపెనీలు పెడతారా

### ఫార్మా నూతన కమిటీ ఏర్పాటు

**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 08) :** మూసి ప్రక్షాళన కాదు, ఫార్మాసిటీని రద్దు చేయండి అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఫార్మా కమిటీ కవుల సరస్వతి, కుందారపు నారాయణ ప్రశ్నించారు. శుక్రవారం యాచారం మండల కేంద్రంలో మొగుళ్లంపు ఫంక్షన్ హాల్ లో నాలుగు గ్రామాలు రైతులతో ఫార్మాసిటీకి వ్యతిరేకంగా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తాడిపర్తి, కురుమిద్ద, మేడిపల్లి, నానక్ నగర్ గ్రామాలలో రైతులను మోసం చేసి రైతుల దగ్గర భూ సేకరణ చేసి ఫార్మసిటిని తీసుకొచ్చింది. కాంగ్రెస్ పార్టీ నేతలందరూ ఫార్మా రైతులకు అండగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి రైతుల పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఫార్మా రద్దు చేస్తామని హామీ ఇచ్చారు.**కోదండ రెడ్డి ఎవరి వైపు :** రాష్ట్ర వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి రైతుల పక్షాన నిలబడాలని ఫార్మా కమిటీ డిమాండ్ చేసింది. ఫార్మా రైతుల ఉద్యమం పేరుతోనే కోదండ రెడ్డికి గుర్తింపు వచ్చిందని అన్నారు. కానీ ఆయన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో చేరి పదవులు పొంది, రైతులకు కొంతమంది బ్రోకర్ల ద్వారా ఫోన్ చేసి భూసేకరణ కోసం ప్రయత్నాలను మానుకోవాలని వారు హెచ్చరించారు. మీ సొంత భూములలో ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేస్తారని వారు ప్రశ్నించారు. యాచారంలో మైనింగ్ కంపెనీ గత ప్రభుత్వం ఏర్పాటు చేస్తేనే మీరు మైనింగ్ రద్దు అయ్యే వరకు ఉద్యమాలు చేశారు. మరి ఇప్పుడు ఏమైందని , కోదండ రెడ్డిని ప్రశ్నిస్తున్నారు. యాచారంలో కోదండ రెడ్డి స్థానిక నాయకుడని గుర్తిస్తే, పదవి ఆశ తప్ప ప్రజలకు మోసం చేసే నాయకుడని అర్థమయిందని ఫార్మా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని జిమ్మిక్కులు వేసినా ఫార్మాసిటీ రద్దు అయ్యే వరకు పోరాటమాగదని ఫార్మాసిటీకి వ్యతిరేకంగా కమిటీ శపథం చేశారు. ప్రాణాలైనా అర్పిస్తాం, కానీ ఫార్మాసిటీని రానీయం,కోదండ రెడ్డిని ఇప్పటికైనా రైతులకు అండగా ఉండాలని ఆయనకు సవాలు విసిరారు.లేనియెడల యాచారంలో ఆయన ఇంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫార్మసిటి కమిటీ సభ్యులు కానమోని గణేష్, సామ నిరంజన్, బర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి ఉన్నంతకాలం ప్రజల గుండెల్లో కేసీఆర్

**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఈ భూమి ఉన్నంతకాలం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉంటారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు.శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 237 మంది లబ్ధిదారులకు రూ.54.57 లక్షల విలువైన చెక్కులను ఆయన అందజేసి మాట్లాడారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి.. నేడు కేసీఆర్ కట్టిన యాదాద్రిలోనే పుట్టినరోజు చేసుకున్నారన్నారు. చివరికి మూసీ సుందరీకరణలో భాగంగా మంచినీళ్లను కూడా కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నుంచి తరలిస్తామని చెప్పారని తెలిపారు.అసలు కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా, తెలంగాణ రాకపోతే నువ్వు ముఖ్యమంత్రివి అయ్యేవాడివా అని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీని, తెలంగాణకు స్వాతంత్ర్యం తెచ్చిన కేసీఆర్‌ను ప్రజలు మర్చిపోరని పేర్కొన్నారు. కాంగ్రెసను నమ్మి ఓటేసినందుకు మోసం చేశారని ప్రజలు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారన్నారు. హాస్టళ్లలో పిల్లలకు కనీసం కడుపునిండా అన్నం పెట్టలేని పరిస్థితికి తెలంగాణ ప్రభుత్వం దిగజారిందని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి బెదిరింపులకు బీఆర్ఎస్ భయపడేది లేదన్నారు. మ-రోవైపు.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సీఎం పాదయాత్ర సందర్భంగా బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని హరీశ్ రావు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

# మూసి పునరుజ్జీవన యాత్రకు బయలుదేరిన యాచారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

## ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు



**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 08) :** హైదరాబాదులో మూసి పునర్జీవన యాత్రకు యాచారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ, వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్, కిసాన్ సెల్ మండల ప్రెసిడెంట్ లిక్కి పాండురంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గౌరారం వెంకట్ రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి బయలుదేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన సందర్భంగా లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలని, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యం

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ పంది పెంటయ్య

## అబ్దుల్లాపూర్మెట్ అనాధ ఆశ్రమంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 08) :** మొక్కవోని ధైర్యంతో రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతారని, తాను అయన వెన్నంటే ఉంటూ రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకుంటానని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ పంది పెంటయ్య పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలోని అనాధ ఆశ్రమంలో అనాథ పిల్లలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగా అనాథ పిల్లలకు అన్నదానం కార్యక్రమం చేయడం చాలా సంతోషకరమన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం కూడా ముఖ్యమని భావించారు. ఈ ఆశ్రమంలోని విద్యార్థులు,ఉపాధ్యాయులు ముఖ్యమంత్రిని ఆశీర్వదించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన 10 నెలల్లో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ప్రజలకి మేలు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాదు నగరాన్ని మూసి ప్రక్షాళన చేసి సుందరంగా తీర్చిదిద్దాలని ఆయన జన్మదిన సందర్భంగా కంకణం కట్టుకున్నారు. ప్రస్తుతం హైడ్రా తో కొంత నష్టం జరిగిన భవిష్యత్తు తరాలకు బంగారు భవిష్యత్తుగా హైదరాబాదు ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీత కు ఆత్మీయ సన్మానం



**చండూర్ నవంబర్ 8 (శాసనసభ న్యూస్):** సామాజిక సేవ రంగంలో ముందుంటూ, ఇటీవల కాలంలో మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు-2024 ను అందుకున్న గాంధీజీ ఫౌండేషన్ మరియు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులును శుక్రవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు రాష్ట్ర ప్రైవేట్ పాఠశాల సమాఖ్య ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా రాష్ట్ర బాధ్యులు శ్రీపతి శేఖర్ రెడ్డి, గోపిడి నారాయణరెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలకు ఏ సమస్యలు వచ్చిన తన సమస్యగా భావించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ.. విద్యాసంస్థలను నిర్వహిస్తూ సామాజిక సేవా రంగంలో ముందుంటూ, మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024ను సాధించడం గర్వంగా భావిస్తున్నామని, మునుముందు మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంట్ల అనంతరెడ్డి, పుచ్చకాయల వెంకటరెడ్డి, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గోన వెంకటేశ్వరరావు, కోశాధికారి మట్ట చెన్నయ్య గౌడ్, దయాకర్ రెడ్డి, సత్యం, శ్రీనివాస్, యోగేశ్వరరావు, నల్లగొండ ఉపాధ్యక్షులు శిరంశెట్టి శ్రీధర్ బాబు, నల్లగొండ టౌన్ అధ్యక్షులు అజీజ్, జవహర్, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి, సూర్యాపేట ప్రధాన కార్యదర్శి పగడాల ఉపేందర్ రెడ్డి, ఎలినేని రాధాకృష్ణ, యాదాద్రి భువనగిరి ప్రధాన కార్యదర్శి మిర్యాల దుర్గాప్రసాద్, సింగిరెడ్డి ప్రభాకర్, సరికొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చేతి వృత్తిదారుల సదస్సును జయప్రదం చేయాలి- వృత్తి సంఘాల నాయకులు


**చండూర్ నవంబర్ 8 (శాసనసభ న్యూస్) :** నవంబర్ 10వ తేదీన మునుగోడు లోని అమరవీరుల భవనంలో నిర్వహించే చేతి వృత్తిదారుల నియోజకవర్గ సదస్సును జయప్రదం చేయాలని మునుగోడు నియోజకవర్గ వృత్తి సంఘాల నాయకులు జెర్రిపోతుల ధనంజయ, వరికుప్పల ముత్యాలు, సాగర్ల మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన చేతివృత్తుల సమస్యలు మాత్రం పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యావని అన్నారు. ఈ సదస్సులో చేతి వృత్తిదారుల రక్షణ , సంక్షేమం, వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందనివారు అన్నారు. చేతివృత్తులను ఆధునికరించి ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ఈ సదస్సుకు వడ్డెర,గౌరెలు,మేకలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు,రజక,మత్స,కంసాలి,డప్పు కళాకారులు, సన్నాయి కళాకారులు,మేదరి,వడ్డెర,పూసల, గంగిరెద్దుల, కాటికాపర్లు, దూదేకులు మొదలగు చేతి వృత్తిదారులు అందరు ఈ సదస్సు కు తప్పనిసరిగా మునుగోడు నియోజకవర్గ వృత్తిదారులు అందరూ హాజరుకావాలని కోరారు. ఈ సదస్సుకు వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం,గంజి మురళి, జిల్లా నాయకులు కొండ వెంకన్న హాజరవుతారనివారు తెలిపారు.

## చింతపల్లి గూడ లో ఉచితంగా పంటి (డెంటల్) చికిత్స

## ప్రజలందరూ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

## డాక్టర్ ఉక్కుల అశోక్

**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 08) :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ఆదిభట్ల మున్సిపాలిటీ చింతపల్లి గూడ లో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ నందు ఉచితంగా పంటి ( డెంటల్) చికిత్స, అన్ని రకాల వ్యాధులకు చికిత్స చేయడం జరుగుతుందని డాక్టర్ ఉక్కుల అశోక్ ఒక్క ప్రకటనలో తెలిపారు. చుట్టుముట్టు గ్రామాల్లో ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# బెంగళూరులో ముగిసిన 'హైడ్రా' పర్యటన



**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** బెంగళూరులో హైడ్రా అధికారుల బృందం పర్యటన ముగిసింది. పర్యటన సందర్భంగా కర్ణాటక ట్యాంక్స్ కన్జర్వేషన్ అండ్ డెవల్‌పమెంట్ అథారిటీ (కేటీసీడీఏ) సీఈవో రాఘవన్‌తో శుక్రవారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బృందం సమావేశమైంది. చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణకు కేటీసీడీఏ చేపడుతున్న చర్యలను వారు అడిగి తెలుసుకున్నారు. చెరువుల పూర్తి నీటి నిల్వ సామర్థ్యం (ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్‌లో ఉన్న భూమిని ప్రభుత్వ భూమిగా పరిగణిస్తున్నట్టు రాఘవన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కర్ణాటక ప్రభుత్వం తెచ్చిన దిశాంక్ యాప్‌లో ప్రభుత్వ భూమి, పట్టా భూమి, హక్కుదారుడి వివరాలను సులభంగా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. చెరువుల అభివృద్ధికి సంబంధించి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించాక సాంకేతిక బృందం అధ్యయనం అనంతరం పనులు చేపడుతున్నట్టు రాఘవన్ పేర్కొన్నారు. విమోస్ టెక్నోక్రాట్స్ లిమిటెడ్ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇప్పటి వరకు చేపట్టిన చెరువుల పునరుద్ధరణ తీరును వివరించారు. అనంతరం రంగనాథ్ మాట్లాడుతూ.. ఐటీ కంపెనీల ఆర్థిక సహకారంతో బెంగళూరులోని ఎలక్ట్రానిక్ కారిడార్‌కు వెళ్లే మార్గంలోని 44 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న దొడ్డతోగు చెరువును సహజసిద్ధ విధానంలో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. మురుగు నీటిని శుద్ధి చేసి చెరువు చుట్టూ ఉన్న పార్కులో వినియోగిస్తున్నారని, వరద నీటిని ప్రత్యేకంగా నిల్వ చేస్తున్నారని చెప్పారు. చేపలు, బాతులు వంటి జలాచరాలతో జీవవైవిధ్య కేంద్రాలుగా చెరువులున్నాయన్నారు. ప్రభుత్వం అనుమతితో హైదరాబాద్‌లోనూ ఇదే తరహాలో చెరువుల అభివృద్ధి చేయాలనుకుంటున్నామని, ఇందుకు 'లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా' ఆనంద్ మల్లిగవాడ్ సేవలు వినియోగించుకుంటామని తెలిపారు.

# కేటీఆర్.. యాక్టింగ్ సీఎం

## ఆయనదీ, రేవంత్‌దీ ఇచ్చిపుచ్చుకునే దోస్తీ

## అది బెడిసికొట్టినప్పుడే కేటీఆర్ అరెస్టు

## మీడియాతో బండి సంజయ్ చిట్‌చాట్



**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** రాష్ట్రానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అయితే..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యాక్టింగ్ సీఎం అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. రేవంత్, కేటీఆర్ ఒక్కటేనని.. వారిద్దరి మధ్య ఇచ్చిపుచ్చుకునే ధోరణి సాగుతోందని చెప్పారు. అది బెడిసికొట్టినప్పుడే కేటీఆర్ అరెస్టు జరుగుతుంది తప్ప.. ఫార్ములా రేస్, రేవ్ పార్టీ, డ్రగ్స్ కేసులు ఎన్ని వెలుగు చూసినా ఏమీ కాదని తేల్చిచెప్పారు. ఇటీవల జన్వాడ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో దొరికిన వారిని పోలీసులు వదలిపెట్టడం రాజీ రాజకీయం కాదా..? అని ప్రశ్నించారు. కూతురి పెళ్లికి కూడా అందుబాటులో లేకుండా చేసిన కేసీఆర్, కేటీఆర్‌లను అవినీతి కేసుల్లో అరెస్టు చేయకుండా రేవంత్ ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని నిలదీశారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సంజయ్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. సంజయ్, రేవంత్ ఒక్కటే అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యపై స్పందించారు.రేవంత్‌ను, కాంగ్రెసను ఎక్కువ విమర్శించేది తానేనని సంజయ్ తెలిపారు. కేటీఆర్, రేవంత్ ఒక్కటే అన్నదానికి వంద ఉదాహరణలు చెబుతానని.. తాను రేవంత్ ఒక్కటే అన్నదానికి కేటీఆర్ ఒక్క ఉదాహరణయినా చెప్పాలని డిమాండ్‌చేశారు. అరెస్టు భయంతో కేటీఆర్ మలేషియా వెళ్లడం ఎంత నిజమో.. రాజ్‌భవన్ కేంద్రంగా బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటి కావడం అంతే నిజమని సంజయ్ వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీని ఉద్దేశించి అంత సంస్కారహీనంగా మాట్లాడతారా? అని కేటీఆర్‌పై మండిపడ్డారు. కేటీఆర్‌తో పోలిస్తే హరీశ్ పట్ల ప్రజల్లో కొంత విశ్వసనీయత ఉందన్నారు. గవర్నర్‌కు కూడా ప్రొటోకాల్ ఇవ్వని మూర ప్రభుత్వం బీఆర్ఎసదని విమర్శించారు. రాజ్‌భవన్‌ను కూడా రాజకీయం చేస్తారా? అని మండిపడ్డారు. శంషాబాద్ మునిసిపాలిటీ పరిధి ఎయిర్‌పోర్టు నిర్వాసితుల కాలనీలోని హనుమాన్ ఆలయంలో నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేసి మూడు రోజులైనా పోలీసులు చర్యలు తీసుకోలేదని, ఇది ప్రభుత్వ వైఫల్యమేనని సంజయ్ ధ్వజమెత్తారు.కాంగ్రెస్ చారిత్రక తప్పిదాల వల్ల దేశ వ్యాప్తంగా బీసీలు అన్యాయానికి గురయ్యారని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ ఆరోపించారు. ఇందిర హయాంలో అసలు బీసీ కమిషనే ఏర్పాటు చేయలేదని, మండల్ కమిషన్ సిఫారసులను రాజీవ్ వ్యతిరేకించారని పేర్కొన్నారు. రాహుల్ ముందు బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలను ప్రలోభపెట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణనను తెరమీదకు తెచ్చిందని విమర్శించారు.

# ఓలా షోరూంకు చెప్పుల దండ వేసిన కస్టమర్: ఎందుకంటే?




హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి : సర్వీసింగ్‌కు తన ద్విచక్ర వాహనాన్ని నెలలు గడిచినా తిరిగి ఇవ్వకపోవడంతో విసిగిపోయాడు ఓ కస్టమర్. ఈ నేపథ్యంలోనే ఓలా మోటారు సంస్థకు చెందిన సర్వీస్ సెంటర్‌కు ఏకంగా చెప్పుల దండ వేశాడు.ఈ ఘటన సంగారెడ్డి జిల్లాలోని రామచంద్రపురంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు వైరల్‌గా మారాయి.ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సంగారెడ్డికి చెందిన సంతోష్ కుమార్ అనే వ్యక్తి ఓలా మోటార్ సంస్థ నుంచి ఎలక్ట్రిక్ టూవీలర్ వాహనాన్ని కొనుగోలు చేశాడు. కొద్దిరోజుల తర్వాత దాన్ని సర్వీసింగ్ చేయించాలని సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం అశోక్ నగర్‌లో ఉన్న షోరూం సర్వీస్ సెంటర్‌కు తీసుకొచ్చాడు. తర్వాత రెండు, మూడు సార్లు వెళ్లినా సర్వీస్ సెంటర్ సిబ్బంది అతనికి తన వాహనాన్ని ఇవ్వలేదు. అడిగితే సరిగా స్పందన కూడా రాలేదు.ఓలా షోరూం సిబ్బంది తన బైక్ సర్వీసింగ్ చేయకుండా కొన్ని నెలలుగా తిప్పించుకుంటున్నారని విసుగు చెందిన సంతోష్ కుమార్.. శుక్రవారం షోరూం గ్లాస్ డోర్‌కు చెప్పుల దండ వేసి నిరసన తెలిపాడు. ఓలా సంస్థను బ్యాన్ చేయాలంటూ ప్లకార్డులను ప్రదర్శించాడు. ఈ నేపథ్యంలో ఓలా షోరూం ప్రతినిధులకు, సంతోష్‌కు మధ్య వాగ్వాదం జరిగింది. తనను కొన్ని నెలలుగా తిప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప తన బైక్‌ను సర్వీసింగ్ చేయడం లేదని సంతోష్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఓపిక నశించే ఇలా నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపాడు.తాను కొత్త ద్విచక్ర వాహనం తీసుకున్న సమయంలో కూడా ఇదే మాదిరిగా ఆలస్యం చేశారని వాపోయాడు. కాగా, ఈ వ్యవహారంపై షోరూం సిబ్బంది స్పందించాల్సి ఉంది. ఇటీవల కాలంలో ఎలక్ట్రిక్ టూవీలర్లకు డిమాండ్ పెరిగిన విషయం తెలిసిందే. మంచి ఆఫర్లతో కస్టమర్లను ఆకట్టుకుంటున్న ఓలా సంస్థ.. పెద్ద ఎత్తున వాహనాలను విక్రయిస్తోంది. అయితే, కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఇలా సర్వీసింగ్ విషయంలో ఫిర్యాదులు రావడం గమనార్హం. పదివేలకుపైగా ఫిర్యాదు రావడంతో కేంద్ర పరిశ్రమల శాఖ ఈ విషయంపై సీరియస్ అయ్యింది. అంతేగాక, ఓలా సర్వీస్ సెంటర్ల ఆడిట్‌కు ఆదేశించడం గమనార్హం.

# హైదరాబాద్‌లో ట్రంప్ టవర్లు

**మాదాపూర్‌లోని ఖానామెట్‌లో నిర్మాణం**

**భారీ విస్తీర్ణంలో జంట టవర్ల ఏర్పాటు**

**నిర్మాణానికి 2022లోనే భూమి కొనుగోలు!**

**దేశంలోని మరో 5 ప్రాంతాల్లోనూ టవర్లు**

**ఇప్పటికే 4 చోట్ల ఉన్న భారీ భవంతులుమాదాపూర్‌లోని ఖానామెట్‌లో నిర్మాణం**



హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి : అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్‌కు చెందిన నిర్మాణ సంస్థ తెలంగాణలోనూ అడుగు పెడుతోంది. హైదరాబాద్‌లో ట్రంప్ టవర్లను నిర్మించనుంది. భారత్‌లో ఇప్పటికే నాలుగు నగరాలు ముంబై, కోల్‌కతా, గుర్గావ్, పుణెల్లో ట్రంప్ టవర్స్ నిర్మించిన ఆ సంస్థ.. తాజాగా మరో ఆరు టవర్లను నిర్మించాలని నిర్ణయించింది. హైదరాబాద్‌తోపాటు నోయిడా, బెంగళూరుతోపాటు పుణెలో మరో టవర్‌ను నిర్మించనుంది. దీంతో భారత్‌లో ట్రంప్ టవర్ల సంఖ్య 10కి చేరనుంది. తద్వారా అమెరికా బయట అత్యధికంగా ట్రంప్ టవర్లు భారత్‌లోనే ఏర్పాటు కానున్నాయి. కాగా, హైదరాబాద్‌లో స్థానిక మంజీరా గ్రూప్‌తో కలిసి జంట టవర్లు నిర్మించే యోచనలో ట్రంప్ నిర్మాణ సంస్థ ఉంది.ఇందుకోసం 2022లోనే మాదాపూర్‌లోని ఖానామెట్‌లో 2.92 ఎకరాల భూమిని హెచ్‌ఎండీఏ వేలంలో కొనుగోలు చేసింది. 27 అంతస్తుల్లో నాలుగు బెడ్‌రూంలు, ఐదు బెడ్‌రూంల అపార్టుమెంట్లతో నిర్మించనున్నారు. నాలుగు బెడ్‌రూంల అపార్టుమెంట్ల విస్తీర్ణం 4వేల నుంచి 5వేల చదరపు అడుగులు, ఐదు బెడ్‌రూంల అపార్టుమెంట్ల విస్తీర్ణం 6వేల చదరపు అడుగులు ఉండనున్నట్లు తెలుస్తోంది. చదరపు అడుగుకు రూ.13 వేలుగా ధరను నిర్ణయించాలని అప్పట్లో భావించారు. నాటి లెక్క ప్రకారమే నాలుగు బెడ్‌రూంల అపార్టుమెంట్ ధర రూ.5.5 కోట్లు కానుంది. ఇక ఇతర నగరాల్లో ట్రిబెకా డెవలపర్స్‌తో కలిసి నిర్మించే టవర్లలో అపార్టుమెంట్లే కాకుండా.. ఆఫీసులు, విల్లాలు, గోల్ఫ్ కోర్స్‌లు ఉండనున్నాయి.

# కారు ఆపమన్నందుకు హోంగార్డుపైకే దూసుకెళ్లాడు



హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి : కొందరు వాహనదారులు పోలీసులను కూడా లెక్క చేయకుండా వాహనాలను నడుపుతూ బీభత్సం సృష్టిస్తున్నారు. ఇలాంటి ఘటనే హైదరాబాద్ నగరంలో చోటు చేసుకుంది. పంజాగుట్ట నాగార్జున సర్కిల్ వద్ద వాహనాల బ్లాక్ ఫిల్మ్ చెకింగ్ జరుగుతోంది.ఇందులో భాగంగా హోంగార్డు రమేష్ ఓ కారును ఆపేందుకు ప్రయత్నించాడు.అయితే డ్రైవర్ సయ్యద్ నజీర్ కారు ఆపకుండా ముందుకెళ్లబోయాడు. దీంతో రమేష్ కారుకు అడ్డుగా వచ్చి ఆపబోయాడు. డ్రైవర్ మరింత వేగంగా కారును పోనిచ్చి రమేష్‌పైకి దూసుకెళ్లాడు. హోంగార్డును కారుతో కొంత దూరం ఈడ్చుకెళ్లాడు. ఈ ప్రమాదంలో రమేష్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. నాలుగు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది.పోలీసులు డ్రైవర్ సయ్యద్ నజీర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ట్రాఫిక్ ఎస్ఐ ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. పోలీసులపై రోజురోజుకు ఇలాంటి వికృత చర్యలు జరుగుతూనే ఉన్నాయి. ఈ ఘటను సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు సదరు డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు రక్షణ కల్పించే పోలీసులపైనే ఇలా చేయడం సరైనది కాదని నెటిజన్లు సోషల్ మీడియాలో అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వాహనాల తనిఖీలకు సహకరించాలని పలువురు నెటిజన్లు కోరుతున్నారు. హోంగార్డుని చూసి కూడా అతనిపైకి దూసుకెళ్లడం దారుణమని, కనీసం వారి పట్ల మానవత్వం చూపించరా? అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఢిల్లీలోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. కారును ఆపేందుకు ప్రయత్నించిన ఇద్దరు ట్రాఫిక్ పోలీసులను కారు బానెట్‌పై ఉండగానే వాహనాన్ని ముందుకు తీసుకెళ్లాడు వాహనదారుడు.

# తెలంగాణాలో ఆ కేంద్ర పథకం అమలుపై కేంద్రమంత్రి కన్నెర్ర.. వారికి డెడ్ లైన్!



హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం చేతి వృత్తుల వారికి అండగా నిలవటం కోసం తీసుకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ పథకం విశ్వకర్మ పథకం. కేంద్ర సర్కార్ తీసుకొచ్చిన పీఎం విశ్వకర్మ స్కీమ్ లో భాగంగా రూ.3 లక్షల లోన్ పొందవచ్చు. సాంప్రదాయ చేతిపనులు, చేతివృత్తుల్లో నిమగ్నమైన వారికి ఆర్థిక సాయం చేసి వారి ఆర్థిక పురోగతికి నిర్దేశించిన ఈ పథకం తెలంగాణాలో నీరుగారిపోతుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.విశ్వకర్మ పథకం అమలుపై అధికారులు దృష్టి పెట్టాలనీ, వచ్చే 45 రోజుల్లో పథకాన్ని పూర్తి స్థాయిలో అమలుచేయాలని, లేదంటే చర్యలు తప్పవని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. విశ్వకర్మ పథకం లక్ష్యాలకు అనుగుణంగా అమలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బేగంపేట్ టూరిజం ప్లాజా లో నేడు దిశ కమిటీ సమావేశంలో ఆయన ఈ మేరకు ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అధికారుల నిర్లక్ష్యం కారణంగా విశ్వకర్మ పథకం లక్ష్యం నిరుగారిపోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకంకింద 18 వేల దరఖాస్తులు అందితే, కేవలం సుమారు ఆరు వందలమంది లబ్దిదారులకు మాత్రమే పథకం మంజూరయిందని పేర్కొన్నారు. వచ్చే 45 రోజుల్లో కార్యక్రమాన్ని గ్రౌండ్ చేయకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.సాంకేతిక సమస్యల పేరుతో పథకం అమలులో జాప్యం చేయవద్దని చెప్పారు. అలాగే జిల్లాలో మహిళలకు కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న లోన్ల గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా శక్తి కింద మహిళకు అందుతున్న లోన్లలో అలసత్వం లేకుండా వెంటనే వారికి అందేలా చర్యలు తీసుకోవాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. ఎడ్యుకేషన్ లోన్లు విద్యార్థులకు అందించడంలో బ్యాంకర్లు విఫలం అవుతున్నారని అట్టి సమస్యలు లేకుండా వారికి లోన్లు మంజూరు చేయాలన్నారు. పరిధిలో స్వచ్ఛ భారత్ లో భాగంగా టాయిలెట్ మెయింటెనెన్సు లో కూడా కనీస సౌకర్యాలు లోపించాయని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం అమలులో కేంద్రంతో పాటూ రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వాటా నిధులివ్వాలని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. నగరంలో 2 వేల 2 వందల పైగా టాయిలెట్స్ ఉండగా, వాటి క్లీనింగ్, వాటి నిర్వహణ పై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

# రేవంత్ తో రాహుల్ సెల్ఫీ దిగిన ఫోటోను బహుమతిగా ఇచ్చిన కొండా సురేఖ

హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ ఓ చిత్రపటాన్ని బహుకరించారు. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచార సమయంలో తీసుకున్న సెల్ఫీని, రేవంత్ పుట్టిన రోజు సందర్భంగా కొండా సురేఖ బహుమతిగా ఇచ్చారు.కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి సెల్ఫీ తీసుకున్న చిత్రపటాన్ని సీఎం రేవంత్ చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

